News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక
Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :269 | ఖమ్మం | ఆదివారం, నవంబర్ 1, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

వేలం ద్వారా నిధుల సమీకరణకు
సీఎం యోచన

550 ఎకరాల భూమి.. తెలంగాణ రాజకీయాల్లో కొత్త దుమారం!

మియాపూర్ భూములపై సుప్రీంకోర్టు తీర్పు..

- వేల కోట్ల ఆస్తి వినియోగంపై కాంగ్రెస్–బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం
- ప్రభుత్వానికి అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు
- భూమిని వేలం వేస్తామన్న సీఎం రేవంత్‌రెడ్డి
- బీఆర్ఎస్ అభ్యంతరం.. భవిష్యత్ తరాల ఆస్తిని అమ్మొద్దని డిమాండ్
- 400 ఎకరాలు ఖాళీ.. 150 ఎకరాల్లో నివాసాలు
- భూముల వినియోగంపై సర్కారు నిర్ణయంపై ఉత్కంఠ

హైదరాబాద్

హైదరాబాద్ శివారు మియాపూర్‌లోని 550 ఎకరాల ప్రభుత్వ భూమి వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీసింది. రెండు దశాబ్దాలకు పైగా కొనసాగిన న్యాయపోరాటానికి సుప్రీంకోర్టు తీర్పుతో తెరపడగా.. ఇప్పుడు ఆ భూముల భవిష్యత్తుపై అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం మొదలైంది. ప్రభుత్వానికి చెందిన విలువైన భూమిని ఎలా వినియోగించాలనే అంశం రాజకీయ వివాదంగా మారింది. మియాపూర్ గ్రామంలోని సర్వే నంబర్లు 100, 101 పరిధిలో ఉన్న సుమారు 550.39 ఎకరాల భూమిపై ప్రైవేటు వ్యక్తులు, సంస్థలు దాఖలు చేసిన అప్పీళ్లను అక్టోబర్ 29న సుప్రీంకోర్టు కొట్టివేసింది. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థిస్తూ.. ఈ భూమిపై ప్రభుత్వ యాజమాన్య హక్కును ధ్రువీకరించింది. భూమిపై హక్కులు - మిగతా 3లో

మోడల్ స్కూళ్లకు పబ్లిక్ స్కూళ్ల హోదా!

- రూ.787.54 కోట్లతో విద్యాశాఖ భారీ ప్రణాళిక
- 194 పాఠశాలల్లో 1 నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్య
- 2027–28 విద్యా సంవత్సరం నుంచి అమలుకు ప్రతిపాదనలు
- అదనంగా 58,200 సీట్లు.. ప్రాథమిక విద్యకు పెద్దపీట

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలోని మోడల్ పాఠశాలల రూపురేఖలు మారనున్నాయి. ప్రస్తుతం 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్య అందిస్తున్న 194 మోడల్ స్కూళ్లను తెలంగాణ పబ్లిక్ స్కూళ్లుగా (టీపీఎస్) మార్చేందుకు విద్యాశాఖ కసరత్తు చేస్తోంది. ఇందుకోసం రూ.787.54 కోట్లతో సమగ్ర ప్రణాళిక రూపొందించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించింది. ప్రభుత్వ ఆమోదం లభిస్తే 2027–28 విద్యా సంవత్సరం నుంచి కొత్త విధానం అమల్లోకి వచ్చే అవకాశం ఉంది. మోడల్ - మిగతా 3లో

భారత వ్యతిరేక శక్తుల కుట్ర!

- దేశ విభజనకు ప్రయత్నాలు..
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- సోషల్ మీడియాలో అబద్ధాలు, వదంతులతో అస్థిరత సృష్టించే యత్నం
- భారతీయుల ఐక్యతే దేశానికి రక్షణ కవచం
- సర్దార్ పటేల్ 151వ జయంతి వేడుకల్లో ప్రధాని మోదీ వ్యాఖ్యలు

ఢిల్లీ మార్చ్‌కు రాహుల్ పిలుపు!

- అనుమతి లేదన్న పోలీసులు.. దేశ రాజధానిలో రాజకీయ వేడి
- నవంబర్ 1న రామ్‌లీలా మైదానంలో ఇండీ కూటమి భారీ ర్యాలీ
- మోదీ, అమిత్ షా, ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా నిరసన
- ట్రాఫిక్ ఆంక్షలు.. భారీ భద్రతా ఏర్పాట్లు

సీఈసీపై ఇండీ కూటమి బహిరంగ అభిశంసన!

- జ్ఞానేశ్ కుమార్‌పై ఖర్గే తీవ్ర ఆరోపణలు
- ఎస్ఐఆర్ ప్రక్రియను నిలిపివేయాలని డిమాండ్..
- 2023 నియామకాల చట్టాన్ని రద్దు చేయాలని తీర్మానం
- బ్యాలెట్ పేపర్లతోనే ఎన్నికలు నిర్వహించాలని పట్టుబాటు

ఢిల్లీలో మాక్ పార్లమెంట్

పేదరికం తగ్గింపులో భారత్ పురోగతి!

- ప్రపంచ బ్యాంక్ గణాంకాలే నిదర్శనం.. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్య
- 57.7 శాతం నుంచి 16.1 శాతానికి పేదరికం తగ్గింపు
- 49.6 కోట్ల మంది పేదరిక రేఖ నుంచి బయటకు
- సంక్షేమ పథకాలతో చివరి లబ్ధిదారుడికి ప్రయోజనాలు
- కాంగ్రెస్ పాలనతో పోల్చిన కిషన్‌రెడ్డి

హైదరాబాద్

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ పాలనలో దేశంలో పేదరికం తగ్గిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. ప్రపంచ బ్యాంక్ విడుదల చేసిన పావర్టీ అండ్ ఈక్విటీ బ్రీఫ్ గణాంకాలను ఉటంకిస్తూ.. 2011 నుంచి 2023 మధ్య కాలంలో 49.6 కోట్ల మంది భారతీయులు పేదరికం నుంచి బయటపడ్డారని తెలిపారు. ఈ కాలంలో పేదరిక రేటు 57.7 శాతం నుంచి 16.1 శాతానికి తగ్గినట్లు పేర్కొన్నారు. రోజుకు మూడు డాలర్ల ఆదాయ పరిమితి ఆధారంగా - మిగతా 3లో

అన్నదాతకు నవంబర్ వానలే ఆశ!

- అడుగంటుతున్న జలాశయాలు.. ఎండుతున్న పంటలు..
- ఎండిపోతున్న ప్రాజెక్టులు.. తరుముకొస్తున్న కరువు..
- నవంబర్ అన్నదాతను ఆదుకుంటుందా..?
- ఏపీ, తెలంగాణలో వర్షాభావ పరిస్థితులు
- ఏపీలో 30.5 శాతం.. తెలంగాణలో 25 శాతం వర్షపాతం లోటు
- వానల కోసం ఎదురుచూస్తున్న రైతులు
- రబీ సాగుపై నీటి కొరత ప్రభావం
- చేతికొచ్చిన పంటను కాపాడుకోవడమే సవాల్

అమరావతి / హైదరాబాద్

వానాకాలం ముగింపు దశకు చేరుకుంటున్నా ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో వ్యవసాయ రంగం ఆందోళనకర పరిస్థితులను ఎదుర్కొంటోంది. ఖరీఫ్ పంటలు చేతికొచ్చే సమయంలో పొలాల్లో తేమ తగ్గిపోవడం, చెరువులు, జలాశయాల్లో నీటిమట్టాలు పడిపోవడం, భూగర్భ జలాలు అడుగంటడం రైతులను కలవరపెడుతున్నాయి. ఇప్పటికే వర్షాభావ పరిస్థితులు నెలకొన్న ప్రాంతాల్లో పంటలను కాపాడుకోవడం కష్టంగా మారింది. మరోవైపు రబీ సాగుకు నీటి - మిగతా 3లో



బంగాళాఖాతంలో కొత్త వాయుగుండం

- ఇస్రో శాటిలైట్ కెమెరాకు చిక్కిన దృశ్యాలు
- బంగాళాఖాతంలో ఏర్పడిన కొత్త వాతావరణ వ్యవస్థ
- ఇస్రోకు చెందిన ఇన్ శాట్–3డీఎస్ శాటిలైట్ ద్వారా గుర్తింపు
- ఆంధ్రప్రదేశ్ తీరం వైపు కదులుతున్న అల్పపీడనం
- ఏపీ తీరంలో అతి భారీ వర్షాలు, ఈదురుగాలులకు అవకాశం

అఖండ భారత రూపశిల్పికి ఘన నివాళి!

- జాతి ఉక్కుమనిషి పటేల్‌కు ప్రధాని, రాష్ట్రపతి వందనం
- స్టాచ్యూ ఆఫ్ యూనిటీ వద్ద మోదీ పుష్పాంజలి
- ఆధునిక భారత నిర్మాణంలో పటేల్ పాత్ర చారిత్రాత్మకం: ముర్ము
- దేశ ఐక్యతకు ఆయన ఆశయాలే మార్గదర్శకం: అమిత్ షా

ఇంధన సరఫరాలో ఆంక్షలు.. అడ్డంకులు వద్దు!

- జీ20 వేదికగా భారత్ గళం.. జైశంకర్ కీలక వ్యాఖ్యలు
- చమురు రవాణా మార్గాలకు ఆటంకాలు సృష్టించొద్దు
- సైనిక చర్యలతో సమస్యలు పరిష్కారం కావు.. దౌత్యానికే ప్రాధాన్యం
- ఎల్పీజీ సరఫరాలో స్థిరత్వం తప్పనిసరి

హోటళ్లలో అపరిశుభ్రత బట్టబయలు!

కిచెన్లలో బొద్దింకలు, ఎలుకల వ్యర్థాలు..
14 హోటళ్ల లైసెన్సులు సస్పెండ్
22 ఆహార సంస్థల్లో తనిఖీలు
544 కిలోల కలుషిత ఆహారం ధ్వంసం
21 ఆహార నమూనాల సేకరణ
మరో 13 కిలోల వాడిన నూనె పారబోత

హైదరాబాద్: నగరంలోని హోటళ్లు, రెస్టారెంట్లలో ఆహార భద్రతా ప్రమాణాల ఉల్లంఘనలు వెలుగుచూశాయి. గోల్కొండ, చార్మినార్ జోన్ల పరిధిలో అక్టోబర్ 31న ౧+ రాూఖీజు అధికారులు విస్తృత తనిఖీలు చేపట్టారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగానికి చెందిన 22 ప్రత్యేక బృందాలు, ఫుడ్ సేఫ్టీ అధికారులు, పోలీసుల సహకారంతో మొత్తం 22 ఆహార సంస్థలను తనిఖీ చేశాయి. ఈ సందర్భంగా పలు హోటళ్ల వంటగదుల్లో తీవ్ర అపరిశుభ్ర పరిస్థితులను గుర్తించారు.

కిచెన్లలో పురుగులు.. కుళ్లిన ఆహారం

తనిఖీల్లో కొన్ని హోటళ్ల వంటగదుల్లో బొద్దింకలు, ఈగలు సంచరిస్తుండగా, మరికొన్ని చోట్ల ఎలుకల వ్యర్థాలు కనిపించాయి. కుళ్లిపోయిన కూరగాయలు, ఫంగస్ పట్టిన ఆహార పదార్థాలు, గడువు ముగిసిన వస్తువులను అధికారులు గుర్తించారు. వెజ్, నాన్‌వెజ్ పదార్థాలను ఒకే ఫ్రిజ్‌లో నిల్వ చేయడం, వండిన ఆహారాన్ని సరైన లేబుల్స్ లేకుండా భద్రపరచడం వంటి ఉల్లంఘనలు బయటపడ్డాయి.

వంట నూనె పదేపదే వినియోగం

కొన్ని హోటళ్లలో వంట నూనెను పదేపదే ఉపయోగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. వంటగదుల్లో మురికినీరు నిల్వ ఉండటం, అపరిశుభ్రమైన ఫ్రిజ్‌లు, తుప్పుపట్టిన పాత్రలు, మురికిగా ఉన్న చిమ్నీలు, ఎగ్జాస్ట్‌లు కనిపించాయి. ఆహార తయారీలో పాల్గొనే సిబ్బంది హెయిర్ నెట్స్, గ్లౌజులు, అప్రాన్లు ధరించకుండా విధులు నిర్వహిస్తున్నట్లు తనిఖీల్లో వెల్లడైంది.

544 కిలోల ఆహారం ధ్వంసం

అనుమానాస్పద కల్తీపై అధికారులు 21 ఆహార నమూనాలను సేకరించారు. కుళ్లిన కూరగాయలు, కలుషిత ఆహార పదార్థాలు, గడువు ముగిసిన వస్తువులు, పురుగులు పట్టిన పదార్థాలు కలిపి మొత్తం 544 కిలోల ఆహారాన్ని అక్కడికక్కడే ధ్వంసం చేశారు. పదేపదే వినియోగిస్తున్నారనే అనుమానంతో మరో 13 కిలోల వాడిన వంట నూనెను పారబోశారు.

ప్రముఖ హోటళ్లకు షోకాజ్ నోటీసులు

తీవ్రమైన ఉల్లంఘనలు గుర్తించిన తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్, హోటల్ సబ్జీ, పిస్తా హౌస్, స్వీకార్ హోటల్, మండీ ఏ 36 అరేబియన్ కిచెన్, గోల్కొండ హోటల్ అండ్ రిసార్ట్స్, ఇంపీరియల్ మల్టీకుజిన్ రెస్టారెంట్, తైబా బేకరీలకు అధికారులు షోకాజ్ నోటీసులు జారీ చేశారు.

14 హోటళ్ల లైసెన్సులు సస్పెండ్

తీవ్ర అపరిశుభ్రత, ఆహార భద్రతా నిబంధనల ఉల్లంఘనల నేపథ్యంలో 14 హోటళ్లు, రెస్టారెంట్ల ఖీూూా× లైసెన్సులను అధికారులు సస్పెండ్ చేశారు. తక్షణమే వ్యాపార కార్యకలాపాలు నిలిపివేయాలని ఆదేశించారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నిబంధనలు ఉల్లంఘించిన సంస్థలపై జరిమానాలతో పాటు తదుపరి చర్యలు తీసుకుంటామని స్పష్టం

వేలం ద్వారా నిధుల సమీకరణకు సీఎం యోచన

-మొదటిపేజీ తరువాయి

కోరినవారు సరైన యాజమాన్య ఆధారాలు చూపలేకపోయారని ధర్మాసనం పేర్కొంది. రెవెన్యూ రికార్డుల్లోని కొన్ని నమోదులు కూడా చెల్లుబాటు కావని స్పష్టం చేసింది. దీంతో సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న వివాదంలో తెలంగాణ ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వెలువడింది.

వేలం ద్వారా నిధుల సమీకరణకు సీఎం యోచన

సుప్రీంకోర్టు తీర్పుపై స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. మియాపూర్ భూముల ద్వారా ప్రభుత్వానికి వనరులు సమకూర్చుకునే అవకాశాలను పరిశీలిస్తామని తెలిపారు. భూములను వేలం వేసి వచ్చే ఆదాయాన్ని సాగునీటి ప్రాజెక్టులు, విద్య, వైద్యం, పేదలు, గిరిజనులు, దళితుల సంక్షేమానికి వినియోగించాలనే ఆలోచనను వెల్లడించారు. దీనిపై క్యాబినెట్ సబ్‌కమిటీ పరిశీలించి, అనంతరం ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఇంకా వేలం ప్రక్రియ పూర్తికాలేదు.

రేవంత్ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ అభ్యంతరం

మరోవైపు మియాపూర్ భూములను వేలం వేయాలన్న ప్రభుత్వ ఆలోచనను బీఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తప్పుబట్టారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం ఈ భూములను కాపాడేందుకు న్యాయపోరాటం చేసిందని ఆయన పేర్కొన్నారు. ఇప్పుడు సుప్రీంకోర్టు తీర్పు ప్రభుత్వానికి అనుకూలంగా వచ్చిన వెంటనే వేలం ప్రతిపాదన తీసుకురావడం సరైంది కాదని విమర్శించారు. విలువైన ప్రభుత్వ భూములను అమ్మడం వల్ల భవిష్యత్ తరాలకు వాటి సామాజిక ప్రయోజనాలు దూరమవుతాయని ఆరోపించారు. భూములను ప్రజా అవసరాలకు వినియోగించాలని డిమాండ్ చేశారు.

400 ఎకరాలు ఖాళీ.. 150 ఎకరాల్లో నివాసాలు

సుప్రీంకోర్టు తీర్పు అనంతరం రంగారెడ్డి జిల్లా అధికారులు భూముల పరిస్థితిపై సంయుక్త సర్వే నిర్వహించారు. ప్రాథమిక అంచనా ప్రకారం మొత్తం 550 ఎకరాల్లో సుమారు 400 ఎకరాలు ఖాళీగా ఉండగా, మరో 150 ఎకరాల్లో కాలనీలు, నివాస నిర్మాణాలు, ఇతర కట్టడాలు ఉన్నట్లు గుర్తించారు. ఖాళీగా ఉన్న భూమిని రక్షించేందుకు రెవెన్యూ, హెచ్ఎండీఏ అధికారులు చర్యలు చేపట్టారు. ప్రస్తుతం ఉన్న నివాస నిర్మాణాలపై తక్షణ చర్యలు తీసుకోబోమని జిల్లా కలెక్టర్ వెల్లడించినట్లు సమాచారం.

ప్రజా ప్రయోజనాలకా.. ఆదాయ సమీకరణకా?

మియాపూర్ భూముల వ్యవహారంలో ఇప్పుడు ప్రధానంగా చర్చకు వస్తున్న అంశం వాటి వినియోగమే. వేలం ద్వారా ఆదాయం సమకూర్చుకుని అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేయాలన్నది ప్రభుత్వ ఆలోచనగా కనిపిస్తోంది. మరోవైపు భూములను ప్రభుత్వ అవసరాలకు, సామాజిక సంక్షేమ కార్యక్రమాలకు నేరుగా వినియోగించాలనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే నివాసాలు ఏర్పడిన 150 ఎకరాల విషయంలో ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్నది కూడా కీలకంగా మారింది. రాజకీయ విమర్శలకు మించి ప్రజలకు ప్రయోజనం దక్కేలా నిర్ణయం తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. వేలం ప్రతిపాదనపై క్యాబినెట్ ఏం నిర్ణయిస్తుంది? భూముల వినియోగానికి ఎలాంటి ప్రణాళిక రూపొందిస్తుంది? నివాసాలు ఉన్న ప్రాంతాల సమస్యను ఎలా పరిష్కరిస్తుంది? అన్న ప్రశ్నలకు రానున్న రోజుల్లో సమాధానం లభించనుంది.

మోడల్ స్కూళ్లకు పబ్లిక్ స్కూళ్ల హోదా!

-మొదటిపేజీ తరువాయి

స్కూళ్లలో ఇకపై 1 నుంచి 5వ తరగతి వరకు కూడా విద్య అందించాలని విద్యాశాఖ నిర్ణయించింది. ఇందుకోసం ప్రతి పాఠశాలలో ఒక్కో తరగతికి రెండు సెక్షన్ల చొప్పున అదనపు తరగతి గదులు నిర్మించాల్సి ఉంటుంది. ఒక్కో పాఠశాలకు సుమారు రూ.3 కోట్ల చొప్పున మొత్తం 194 పాఠశాలలకు రూ.582 కోట్లు ఖర్చవుతాయని అంచనా వేసింది. ఈ నిధులను ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ (ఏఐఐబీ) రుణంలో కొంత భాగం నుంచి వినియోగించాలని ప్రతిపాదించింది.

105 పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధి

రాష్ట్రంలోని 105 మోడల్ స్కూళ్లలో భవన నిర్మాణాలు అసంపూర్తిగా ఉండటంతోపాటు మరమ్మతులు అవసరమని విద్యాశాఖ గుర్తించింది. వీటిలో 38 పాఠశాలల్లో నిర్మాణాలు పాక్షికంగా పూర్తికాగా, మరో 67 చోట్ల పనులు ప్రారంభించాల్సి ఉంది. అదనంగా ప్రహరీ గోడలు, పాఠశాల ప్రాంగణాల అభివృద్ధి, క్రీడా మైదానాలు, బాస్కెట్‌బాల్ కోర్టుల ఏర్పాటు వంటి పనులకు రూ.205.54 కోట్లు అవసరమని అంచనా వేసింది.

70 శాతం ఏఐఐబీ రుణం.. 30 శాతం రాష్ట్ర వాటా

మొత్తం రూ.787.54 కోట్ల ప్రణాళికలో 70 శాతం నిధులను ఏఐఐబీ రుణం ద్వారా, మిగిలిన 30 శాతం నిధులను రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చాలని ప్రతిపాదించారు. కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధులు సమకూరితే వాటిని ప్రభుత్వ వాటా కింద వినియోగించే ఆలోచనలో ఉన్నారు. ఇందుకోసం పాఠశాల విద్యాశాఖ ఇప్పటికే పబ్లిక్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేసింది.

కొత్తగా 58,200 సీట్ల కల్పన

ప్రస్తుతం 194 మోడల్ స్కూళ్లలో 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు మొత్తం 1.59 లక్షల సీట్లు అందుబాటులో ఉన్నాయి. వీటిలో సుమారు 1.10 లక్షల సీట్లు భర్తీ అయ్యాయి. ప్రాథమిక తరగతులను ప్రారంభించడం ద్వారా ఒక్కో పాఠశాలలో అదనంగా 300 సీట్లు అందుబాటులోకి రానున్నాయి. రెండు సెక్షన్లలో ఒక్కో తరగతికి 60 మంది చొప్పున విద్యార్థులకు ప్రవేశం కల్పించనున్నారు. దీంతో 194 పాఠశాలల్లో కలిపి అదనంగా 58,200 సీట్లు అందుబాటులోకి వస్తాయి.

ఆంగ్ల మాధ్యమ విద్యకు మరింత ప్రాధాన్యం

మోడల్ స్కూళ్లలో ఇప్పటికే పూర్తిస్థాయిలో ఆంగ్ల మాధ్యమంలో బోధన కొనసాగుతోంది. అయితే రవాణా సౌకర్యాలు లేకపోవడంతో కొన్ని ప్రాంతాల్లో విద్యార్థుల నమోదు ఆశించిన స్థాయిలో ఉండటం లేదని అధికారులు భావిస్తున్నారు. పబ్లిక్ స్కూళ్లుగా మార్పు చేయడంతోపాటు రవాణా సౌకర్యాలు కల్పిస్తే విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ప్రభుత్వ ఆమోదం, నిధుల కేటాయింపు అనంతరం ఈ ప్రణాళిక కార్యరూపం దాల్చనుంది.

పేదరికం తగ్గింపులో భారత్ పురోగతి!

-మొదటిపేజీ తరువాయి

లెక్కించిన తీవ్ర పేదరికం సైతం 27.1 శాతం నుంచి 2.6 శాతానికి పడిపోయిందని వివరించారు.

ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు

పేదరికాన్ని తగ్గించడం అంటే కేవలం నినాదాలు ఇవ్వడం కాదని, ప్రజల జీవితాల్లో ప్రత్యక్ష మార్పులు తీసుకురావడమేనని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. దేశంలో 99.9 శాతం ఇళ్లకు విద్యుత్ సౌకర్యం అందుబాటులోకి వచ్చిందని, 2019 నాటికే గ్రామీణ పారిశుధ్య కవరేజ్ 100 శాతానికి చేరిందని తెలిపారు. ఉజ్వల పథకం ద్వారా ఎల్‌పీజీ కనెక్షన్లు, జల్ జీవన్ మిషన్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో నల్లా నీటి సౌకర్యం విస్తరించాయని వివరించారు. జాతీయ ఆహార భద్రతా చట్టం కింద కోట్లాది మందికి రక్షణ కల్పించడంతో పాటు, సుమారు 80 కోట్ల మందికి ఉచిత రేషన్ అందిస్తున్నట్లు చెప్పారు.

ఉపాధి, ఆరోగ్య రంగాల్లో చర్యలు

2017 నుంచి 2023 మధ్య దేశంలో 13.4 కోట్ల కొత్త ఉద్యోగాలు సృష్టించినట్లు కిషన్‌రెడ్డి తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళల ఉపాధి అవకాశాలు పెరిగాయని, అనేక కుటుంబాలకు అదనపు ఆదాయం సమకూరుతోందని పేర్కొన్నారు. కేన్సర్ చికిత్సకు ఉపయోగించే 487 ఔషధ బ్రాండ్ల ధరలను నవంబర్ 9 నుంచి తగ్గించినట్లు వెల్లడించారు. వాటిలో 276 రకాల మందుల ధరలు 50 నుంచి 90 శాతం వరకు తగ్గాయని, తద్వారా బాధితులకు ఏటా సుమారు రూ.2,500 కోట్ల మేర ఆదా అవుతుందని వివరించారు.

దళారుల ప్రమేయం లేకుండా పథకాల అమలు

స్వచ్ఛ భారత్, సౌభాగ్య, ఉజ్వల, జల్ జీవన్ మిషన్ వంటి పథకాలను లక్ష్యాధారితంగా అమలు చేయడం వల్లే సంక్షేమ ఫలాలు నేరుగా లబ్ధిదారులకు చేరుతున్నాయని కిషన్‌రెడ్డి అన్నారు. మధ్యవర్తుల ప్రమేయం, నిధుల లీకేజీలను తగ్గించేలా చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే దిశగా కేంద్ర ప్రభుత్వం పలు కార్యక్రమాలను కొనసాగిస్తోందని తెలిపారు.

గత పాలనతో పోల్చిన కిషన్‌రెడ్డి

కాంగ్రెస్ పాలనతో పోలిస్తే ప్రస్తుతం గ్రామీణ పారిశుద్ధ్యం, గ్యాస్ కనెక్షన్ల విస్తరణలో గణనీయమైన మార్పు వచ్చిందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. 2014లో గ్రామీణ పారిశుద్ధ్య కవరేజ్ 38.7 శాతం, గ్యాస్ కనెక్షన్ల శాతం 55.9గా మాత్రమే ఉన్నాయని గుర్తుచేశారు. గతంలో 'గరీబీ హఠావో' వంటి నినాదాలకే పరిమితమయ్యారని కాంగ్రెస్‌పై విమర్శలు చేశారు.

పేదల కష్టాలు తెలిసిన నాయకత్వం

ప్రధాని మోదీ పేదరికాన్ని స్వయంగా అనుభవించిన నాయకుడని కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. పేద కుటుంబాలు ఎదుర్కొనే వంటగ్యాస్, తాగునీరు, వైద్య ఖర్చుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. పేదల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకురావడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని, 140 కోట్ల మంది ప్రజల భాగస్వామ్యంతో వికసిత్ భారత్ నిర్మాణానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు.

అన్నదాతకు నవంబర్ వానలే ఆశ!

-మొదటిపేజీ తరువాయి

లభ్యతపై సందిగ్ధత నెలకొంది. ఈ నేపథ్యంలో నవంబర్‌లో కురిసే వర్షాలపైనే అన్నదాతలు ఆశలు పెట్టుకున్నారు.

రెండు రాష్ట్రాల్లోనూ వర్షపాతం లోటు

అక్టోబర్ 30 నాటికి అందుబాటులో ఉన్న గణాంకాల ప్రకారం తెలంగాణలో జూన్ 1 నుంచి అక్టోబర్ 30 వరకు సాధారణంగా 829.9 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, 623.1 మిల్లీమీటర్లు మాత్రమే కురిసింది. దీంతో 206.8 మిల్లీమీటర్ల లోటు నమోదైంది. సాధారణ వర్షపాతంతో పోలిస్తే ఇది 25 శాతం తక్కువ. ఆంధ్రప్రదేశ్‌లోనూ పరిస్థితి ఆందోళనకరంగానే ఉంది. సాధారణంగా 743.2 మిల్లీమీటర్ల వర్షం కురవాల్సి ఉండగా, 516.7 మిల్లీమీటర్లకే పరిమితమైంది. అంటే 226.5 మిల్లీమీటర్ల లోటు నమోదైంది. సాధారణ వర్షపాతంతో పోలిస్తే 30.5 శాతం తక్కువ వర్షం కురిసింది.

జిల్లాలవారీగా భిన్న పరిస్థితులు

రాష్ట్ర సగటు వర్షపాతం మాత్రమే అన్ని ప్రాంతాల పరిస్థితిని ప్రతిబింబించదు. కొన్ని జిల్లాల్లో సాధారణం కంటే ఎక్కువ వర్షం కురిసినా, మరికొన్ని జిల్లాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. ఫలితంగా సాగునీటి వనరులపై ఆధారపడి పంటలు సాగు చేసిన రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వాలు ఇప్పటికే ఏపీలో 388 మండలాలు, తెలంగాణలో 365 మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించినట్లు కథనంలో పేర్కొన్నారు.

నవంబర్ వర్షాలపై రైతుల ఆశలు

ప్రస్తుతం పొలాల్లో ఉన్న పంటలను కాపాడుకోవడానికి రైతులకు తక్షణం వర్షాలు అవసరం. నవంబర్‌లో వర్షాలు కురిస్తే పంటలకు కొంత ఊరట లభించే అవకాశం ఉంటుంది. అయితే వర్షాలు కురుస్తాయనే అంచనాల ఆధారంగా మాత్రమే సాగు నిర్ణయాలు తీసుకోకుండా, స్థానిక వాతావరణ సూచనలు, నీటి లభ్యతను పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉంది.

రబీ సాగుపై ముందస్తు ప్రణాళిక అవసరం

జలాశయాల్లో నీటి నిల్వలు, భూగర్భ జలాల లభ్యతను అంచనా వేసుకున్న తర్వాతే రబీ సాగుపై రైతులు నిర్ణయం తీసుకోవాలి. నీటి వినియోగంలో పొదుపు పాటించడం, తక్కువ నీటితో పండే పంటలకు ప్రాధాన్యం ఇవ్వడం, అందుబాటులో ఉన్న నీటిని కీలక దశల్లో వినియోగించడం వంటి చర్యలు అవసరం. వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు

చింతకానిలో గంజాయి కలకలం....
పోలీసుల పెట్రోలింగ్‌లో ఇద్దరు పట్టివేత...!

- నరసింహపురం సమీపంలో గంజాయి సేవిస్తూ పట్టుబడ్డ ఇద్దరు యువకులు...!
- గంజాయి విక్రయించినట్లు ఆరోపణలు.. పరారీలో పెనుగొండ సాయి...!

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. చింతకాని మండల పరిధిలోని నరసింహపురం గ్రామ సమీపంలో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో గంజాయి సేవిస్తున్న ఇద్దరు యువకులు పట్టుబడ్డారు పెట్రోలింగ్‌లో భాగంగా అనుమానాస్పదంగా ఉన్న యువకులను గుర్తించిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని విచారించగా వారు అగ్రహారం కాలనీకి చెందిన వినయ్ విజయ్‌లు గాంధీనగర్ కాలనీకి చెందిన పెనుగొండ సాయి వద్ద గంజాయి కొనుగోలు చేసి సేవిస్తున్నట్లు విచారణలో వెల్లడైనట్లు సమాచారం గంజాయి విక్రయించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న పెనుగొండ సాయి ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు తెలిసింది ఈ ఘటనపై చింతకాని ఎస్సై జి నరేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు గంజాయి సరఫరా వెనుక ఉన్న ఇతర వ్యక్తుల వివరాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు.....

తైక్వాండోలో గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించిన గుర్రం రాధ.

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 31.
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం. హైదరాబాద్‌లోని శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో అక్టోబర్ 30న గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించిన తైక్వాండో క్రీడాకారులకు ప్రశంసాపత్రాలు, మెడల్స్ అందజేశారు. గత ఆగస్టు 9న గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన అతిపెద్ద తైక్వాండో పాఠంలో 533 మంది క్రీడాకారులు ఏకకాలంలో ప్రదర్శనలు ఇచ్చి గిన్నిస్ రికార్డు సాధించారు. ఈ రికార్డులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన గ్రాండ్ మాస్టర్ గుర్రం కృష్ణ, తూర్పునూరి మల్లేష్ గౌడ్‌తో పాటు మాస్టర్ గుర్రం రాధ కూడా గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించారు. ఈ సందర్భంగా రాధకు ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. గ్రాండ్ మాస్టర్ ఎం. జయంత్ రెడ్డి, మహేశ్వర్, వహాజ్ అలీ ఖాన్ తదితరులు రాధతో పాటు రికార్డు సాధించిన క్రీడాకారులను అభినందించారు.ం

వరి ధాన్యం కేంద్రన్ని ప్రారంభించిన,సర్పంచ్ శ్రీధర్,

దళారులకు ఇవ్వదు, ఏ గ్రేడ్ 2461,బి గ్రేడ్ 2441,సన్న ధాన్యానికి 500 బోనస్,సీ సీ శ్వేత,

అక్టోబర్ 31.(సీ కే న్యూస్)చేగుంట, రైతులకు మద్దతు ధర కల్పించి, వారి పంటలను సజావుగా కొనుగోలు కేంద్రాలలో అమ్మడానికి ప్రభుత్వం ఐకెపి సెంటర్స్ ఏర్పాట్లు, చేగుంట మండల పరిదిలోని అన్నంత సాగర్ గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను సర్పంచ్ శ్రీధర్ ఉపసర్పంచ్ స్వామి , పంచాయతీ సెక్రటరీ సునంద ,తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రైతులు తమ వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ నిబంధనల ప్రకారం విక్రయించుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమం లో సీసీ శ్వేతా ఉపసర్పంచ్ స్వామి సెక్రటరి సునంద జీపీఓ మహేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు బాల్ రెడ్డి, కాషాబోయినా శ్రీనివాస్,వార్డ్ సభ్యులు వెంకటేశంగారి సిద్ధిరములు, వెంకటేశంగారి సిద్ధిరములు, సదక్ పాషా, మసాయిపేట శ్రీనివాస్,సీసీ శ్వేత సిఏ ఆంజనేయులు, స్వప్న, పురుషోత్తం కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ జిల్లా నుంచి కాంగ్రెస్ సీనియర్ నాయకుల కాన్వాయ్ ఢిల్లీకి చేరుకుంద

పార్టీ అధిష్టానంతో అత్యంత కీలక సమావేశాలు జరగనున్నాయి.

సికె.న్యూస్. ప్రతినిధి ఆదిలాబాద్: ఆవాజ్ నిర్మల్ న్యూస్ నివేదిక – నిర్మల్ / ఆదిలాబాద్, అక్టోబర్ 31, 2026: ఆదిలాబాద్ మరియు నిర్మల్ జిల్లాలలో కాంగ్రెస్ పార్టీ ప్రభావం పెరుగుతున్న దృష్ట్యా, భవిష్యత్ రాజకీయ వ్యూహానికి సంబంధించిన సన్నాహాల్లో భాగంగా, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్, ప్రముఖ నాయకులతో కూడిన ఒక ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం ఈరోజు ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంది. ఈ ముఖ్యమైన పర్యటనలో మాజీ ఎంపీ స్వయం బాబు రావు, ఆదిలాబాద్ డీసీసీ అధ్యక్షుడు నరేష్ యాదవ్, మాజీ డీసీసీ అధ్యక్షుడు సాజిద్ ఖాన్, ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, నిర్మల్ జిల్లా మైనారిటీ అధ్యక్షుడు మరియు డీసీసీ ప్రధాన కార్యదర్శి జునైద్ మెమన్, మున్సిపల్ కౌన్సిలర్ ఇమ్రానుల్లా, మైనారిటీ టౌన్ అధ్యక్షుడు మతీన్, మరియు డీసీసీ కార్యదర్శి ఖిజర్‌తో పాటు అనేక ఇతర ప్రముఖ నాయకులు ఉన్నారు. కేంద్ర రాజధానికి చేరుకున్న తర్వాత ఈ నాయకులకు ఘన

స్వాగతం లభించింది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, ఈ నాయకులందరూ ఆదిలాబాద్‌లో సంస్థాగత స్థిరత్వం, స్థానిక ప్రభుత్వ సమస్యలు మరియు భవిష్యత్ రాజకీయ వ్యూహంపై పార్టీ కేంద్ర నాయకత్వం మరియు హైకమాండ్‌తో కూలంకషంగా సంప్రదింపులు జరపనున్నారు. ఇది ఈ ప్రాంత ప్రస్తుత రాజకీయాలలో ఒక ముఖ్యమైన మరియు సుదూర ప్రభావం చూపే పరిణామంగా పరిగణించబడుతోంది

సికె.న్యూస్. ప్రతినిధి అదిలాబాద్: దేశ ఐక్యత, జాతీయ సమగ్రతకు ప్రతీకగా నిలిచిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులతో కలిసి ఘనంగా నివాళులర్పించారు.
అనంతరం కలెక్టర్ జాతీయ ఐక్యత ప్రతిజ్ఞ ను అధికారులతో చేయించారు.
ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎస్.రాజేశ్వర్, డిఆర్ఓ స్రవంతి, ఏవో వర్ణ, జిల్లా అధికారులు మనోహర్, సునీత కుమారి, కలిం, రామరావు, కలెక్టరేట్ వివిధ విభాగాల పర్యవేక్షకులు, సిబ్బంది, న్యాయవాదులు, పాల్గొన్నారు.

శివాలయ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

గ్రామ సౌకర్యాల కోసం బెంచీలు అందించిన దాతలకు ఎమ్మెల్యే సన్మానం

గ్రామస్తుల ఐక్యతతో గ్రామంలో సౌకర్యాలు మెరుగు

గ్రామాలకు ఆదర్శంగా బజార్ హత్నూర్ గ్రామం

సికె.న్యూస్. బజార్హత్నూర్ బజార్ హత్నూర్ మండల కేంద్రంలోని శబరిమాత ఆలయంలో నిర్వహించిన శివాలయం విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. భక్తుల కోరిక మేరకు రూ. 21 వేలు సహాయం అందించి, షెడ్డు, కాంపౌండ్ వాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామ ప్రజల సౌకర్యార్థం బెంచీలను అందజేసిన 50 మంది దాతలను ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అభినందించి ఘనంగా సన్మానించారు. గ్రామ అభివృద్ధితో పాటు ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలకు ముందుకు రావడం

అభినందనీయమని పేర్కొన్నారు. సమాజానికి సేవ చేయడంలో దాతల పాత్ర ఎంతో కీలకమని, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత మందికి స్ఫూర్తినిస్తాయని అన్నారు. బజార్ హత్నూర్ గ్రామస్తులు ఐక్యతతో గ్రామంలో సౌకర్యాలు ఏర్పరుచుకోవడం ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు.
ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భారత ఉక్కుమనిషి జయంతి వేడుకలు - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్

జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్లో, కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించిన జాతీయ ఐక్యత దినోత్సవం.

భారతదేశ ఐక్యత సమగ్రత భద్రతను కాపాడుతానని జిల్లావ్యాప్తంగా ప్రతిజ్ఞ చేసిన సిబ్బంది.

జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం నందు నివాళులర్పించిన పోలీసు అధికారులు సిబ్బంది.

సికె.న్యూస్. ప్రతినిధి.అదిలాబాద్ శనివారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం నందు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ గారి ఆధ్వర్యంలో భారతదేశపు మొదటి హోం మంత్రి ఉక్కు మనిషిగా పేరుగాంచిన సర్దార్ వల్లభ్ భాయి పటేల్ గారి 151వ జయంతి వేడుకలను ఆయన చిత్రపటానికి పూలమాలలు అలంకరించి పూలతో సత్కరించి జాతీయ ఐక్యత దినోత్సవం (ఏక్తా దివస్) గా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ భారత దేశ స్వతంత్రానంతన ఏకీకృత దేశంగా రూపొందించడానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి అనిర్వచనీయమైనదని కొనియాడారు. భారతదేశ సార్వభౌమత్యం ఐక్యతను కాపాడే క్రమంలో ఆయన తీసుకున్న నిర్ణయాలు ఆయనను భారతదేశపు ఉక్కుమనిషిగా నిలిపాయని తెలిపారు. అసమాన పోరాట ప్రతిమ ఉన్న స్వతంత్ర భారత యోధుడిగానే కాకుండా భారత దేశంలోని మొదటి హోం మంత్రిగా పనిచేసే స్వతంత్ర భారత దేశానికి సేవలందించారు. దేశంలోని అనేక సమస్యలను తనదైన పద్ధతిలో పరిష్కరించిన పటేల్ ఐక్యత భావనను ప్రతీకగా నిలిచారని ఇటువంటి మహనీయులను మనమంతా ఆదర్శంగా తీసుకొని దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. జాతీయ సమైక్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లో, కార్యాలయాల్లో ఐక్యత దినోత్సవ ప్రతిజ్ఞను చేశారు. అందులో భాగంగానే పోలీసు ముఖ్య కార్యాలయంలో నిర్వహించిన ఐక్యత దినోత్సవం ప్రతిజ్ఞను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తో సహా, అధికారులందరూ చేసి జిల్లా ముఖ్య కార్యాలయ సిబ్బంది మరియు రిజర్వ్ సిబ్బంది పోలీసు సిబ్బంది పాల్గొని అనుసరించారు. ఈ ప్రతిజ్ఞలో భారత దేశ ఐక్యత సమగ్రత భద్రతను కాపాడుతానని సర్దార్ వల్లభాయ్ పటేల్ దార్శనీయత మరియు చర్యల వల్ల సాధ్యమైన నా దేశాన్ని ఏకీకృతం చేయాలనే స్ఫూర్తితో నేను ప్రతిజ్ఞ చేస్తున్నానని, భారతదేశం యొక్క అంతర్గత భద్రతను ఎల్లవేళలా కాపాడుతూ ఉంటానని గంభీరంగా నిర్ణయించుకుంటున్నాను అని ప్రతిజ్ఞ . ఈ కార్యక్రమంలో పోలీస్ ముఖ్య కార్యాలయం ఏవో శివకుమార్, సూపరిండెంట్లు సులోచన, సంజీవ్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంకటి, టి మురళి, ఎన్ చంద్రశేఖర్, సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ నైలు, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు గోపికృష్ణ, గబ్బర్ సింగ్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి, ఇందిరా గాంధీ వర్ధంతి కార్యక్రమం

జాతీయ ఐక్యత, సమగ్రతను కాపాడుకోవాలి -- విద్యార్థులకు అధ్యాపకుల సూచన

ప్రభుత్వ జూనియర్ కళాశాల నాగులవంచలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కార్యక్రమం

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. నాగులవంచ, అక్టోబర్ 31: ప్రభుత్వ జూనియర్ కళాశాల నాగులవంచలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో శనివారం భారత ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి, భారత మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ వర్ధంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ బాబు మాట్లాడుతూ దేశ ఐక్యత, సమగ్రత కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. అదేవిధంగా ఇందిరా గాంధీ దేశానికి అందించిన సేవలను వివరించారు. కళాశాల చరిత్ర అధ్యాపకులు కృష్ణార్జున రావు మాట్లాడుతూ పటేల్ జీవిత విశేషాలు, స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన పోషించిన పాత్ర, దేశంలోని సంస్థానాల విలీనంలో చేసిన కృషిని వివరించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జి. మల్లయ్య మాట్లాడుతూ విద్యార్థులు జాతీయ ఐక్యత, సమగ్రత, దేశభక్తి వంటి విలువలను అలవర్చుకోవాలని, మహనీయుల జీవితాల నుంచి స్ఫూర్తి పొందాలని సూచించారు.
ఆంగ్ల అధ్యాపకురాలు పరిహీన ఖాన్ మాట్లాడుతూ ఇందిరా గాంధీ రాజకీయ జీవితం, నాయకత్వ లక్షణాలు, దేశ అభివృద్ధికి ఆమె అందించిన సేవలను వివరించారు.
ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు అల్లు, విజయ్, శ్రీనివాసరావు, వెంకట్ రెడ్డి, రాంబాబు, నాగేశ్వరరావు, ఐలేశ్వర్, వేణుగోపాల్, పద్మావతి, యశోద, సూరారెడ్డి తదితరులు పాల్గొన్నారు. కళాశాల విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. జాతీయ ఐక్యతే దేశ బలం.. మహనీయుల ఆశయాలే భావితరాలకు స్ఫూర్తి అని ఈ సందర్భంగా వక్తలు పేర్కొన్నారు.

రామారావు ఆశయ సాధన కోసం పోరాటం కొనసాగిస్తాం

- ఎర్రజెండాను హత్యలు, దాడులతో అణచివేయలేరు
- సామినేని రామారావు హత్యపై నిజమైన నేరస్తులను పట్టుకోవాలి
- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. చింతకాని : అక్టోబర్ 31. పేద ప్రజల విముక్తి, దోపిడీ వ్యవస్థ నిర్మూలన, సమసమాజ స్థాపనే కమ్యూనిస్టు ఉద్యమ లక్ష్యమని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. అమరజీవి కామ్రేడ్ సామినేని రామారావు ప్రథమ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ, రామారావు పేదలు, రైతులు, శ్రామిక వర్గాల పక్షాన నిరంతరం పోరాడిన నాయకుడని కొనియాడారు.
దేశంలో పేద--ధనిక అసమానతలు, కుల వివక్ష, స్త్రీ--పురుష అసమానతలు లేని సమాజం కోసం కమ్యూనిస్టు పార్టీ పోరాడుతోందన్నారు. అందరూ ఆత్మగౌరవంతో, సమాన హక్కులతో జీవించే సమసమాజాన్ని నిర్మించడమే ఎర్రజెండా ఉద్యమ ప్రధాన లక్ష్యమని తెలిపారు.
సీపీఎం ఇతర రాజకీయ పార్టీల మాదిరిగా అధికారం లేదా వ్యక్తిగత ప్రయోజనాల కోసం పనిచేసే పార్టీ కాదని జాన్ వెస్లీ అన్నారు. శ్రామికులు, రైతులు, దళితులు, పేదలు, అణగారిన వర్గాలపై జరుగుతున్న దోపిడీ, అణచివేతలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ నిరంతరం పోరాటం చేస్తోందన్నారు.
ప్రభుత్వంలో కాంగ్రెస్ ఉన్నా, బీఆర్ఎస్ ఉన్నా, ఇతర ఏ పార్టీ అధికారంలో ఉన్నా పీడిత ప్రజల పక్షాన నిలబడి ప్రశ్నించే ధైర్యం కమ్యూనిస్టు నాయకత్వానికి ఉందని పేర్కొన్నారు. అలాంటి పోరాట యోధుడే సామినేని రామారావు అని, ప్రజల సమస్యలపై రాజీ పడకుండా ఉద్యమాలు నిర్వహించినందుకే ఆయన ప్రజల్లో విశేష గుర్తింపు పొందారని తెలిపారు.
కమ్యూనిస్టు ఉద్యమాన్ని అణచివేయాలనే ఉద్దేశంతో గతంలో అనేక మంది ఎర్రజెండా నాయకులను హత్య చేశారని, అయినప్పటికీ ఉద్యమం ఎక్కడా ఆగలేదని జాన్ వెస్లీ స్పష్టం చేశారు. “ఒక్క నాయకుడిని హత్య చేస్తే ఎర్రజెండా ఆగిపోతుందని ఎవరైనా భావిస్తే అది పొరపాటే. అనేక మంది తమ రక్తాన్ని చిందించి ఈ ఉద్యమాన్ని నిలబెట్టారు” అని అన్నారు. రామారావు హత్యతో ఈ ప్రాంతంలో ఎర్రజెండా ఉద్యమాన్ని బలహీనపరచవచ్చని కొందరు భావించి ఉండవచ్చని, కానీ హత్యలు, దాడులు, బెదిరింపులతో కమ్యూనిస్టు పార్టీని వెనక్కి తగ్గించలేరని హెచ్చరించారు. పేద ప్రజల కోసం అవసరమైతే ప్రాణత్యాగానికైనా సిద్ధమయ్యే కార్యకర్తలే కమ్యూనిస్టు ఉద్యమంలో పనిచేస్తారని పేర్కొన్నారు.
నరికిన కొద్దీ మొలకెత్తుతాం.. పోరాటాలతో చరిత్రను తిరగరాస్తాం” అనే స్ఫూర్తితో కమ్యూనిస్టు ఉద్యమం ముందుకు సాగుతుందని జాన్ వెస్లీ అన్నారు. ప్రభుత్వం అండదండలు, అధికార బలం ఉన్నాయనే ధీమాతో ప్రజా ఉద్యమాలను అణచివేయడం సాధ్యం కాదన్నారు.
సామినేని రామారావు హత్య జరిగి సంవత్సరం పూర్తవుతున్నా, కేసులో నిజమైన కుట్రదారులను బయటకు తీసుకురావాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని అన్నారు. హత్య కేసుకు సంబంధించి రాజకీయ, ఆర్థిక కారణాలు ఉన్నాయని చెబుతున్న అంశాలపై స్పష్టమైన ఆధారాలను ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు.
రామారావు కుటుంబ సభ్యులు కూడా ఈ ఆరోపణలపై ప్రశ్నలు లేవనెత్తుతున్నారని పేర్కొంటూ, హత్య వెనుక ఉన్న అసలు కారణాలు, నిజమైన నిందితులు, కుట్రదారులెవరో సమగ్రంగా దర్యాప్తు చేసి బయటపెట్టాలని పోలీస్ కమిషనర్‌ను కోరారు.
సామినేని రామారావు ఆశయాలను కొనసాగిస్తూ రైతులు, పేదలు, శ్రామిక వర్గాల సమస్యలపై సీపీఎం మరింత బలంగా పోరాడుతుందని జాన్ వెస్లీ స్పష్టం చేశారు.

సుదీర్ఘకాలం పోలీసు శాఖకు సేవలందించి పదవీ విరమణ పొందిన ముగ్గురు సిబ్బంది

- పదవీ విరమణ అనంతరం ఆరోగ్యంపై దృష్టి సారిస్తూ కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలి
- పదవీ విరమణ పొందిన ఏఎస్ఐ బి సజన్ లాల్, హెడ్ కానిస్టేబుళ్లు జాదవ్ దత్తు, జి సుభాష్.
- 42 సంవత్సరంల పాటు సేవలందించి పదవీ విరమణ పొందిన హెడ్ కానిస్టేబుల్ జాదవ్ దత్తు
- ముగ్గురు పోలీసు సిబ్బందిని కుటుంబ సభ్యుల సమక్షంలో ఘనంగా సత్కరించి, బహుమతులు అందజేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

సికె.న్యూస్. ప్రతినిధి.ఆదిలాబాద్ సుదీర్ఘకాలం పాటు పోలీసు వ్యవస్థకు విశిష్ట సేవలందించి పదవీ విరమణ పొందిన ముగ్గురు పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఘనంగా సత్కరించి అభినందించారు. శనివారం పోలీస్ ముఖ్య కార్యాలయం నందు కుటుంబ సభ్యుల సమక్షంలో శాలువాలు, పూలమాలలతో సత్కరించి బహుమతులు అందజేశారు. పోలీసు శాఖలో విధులు నిర్వర్తించిన సమయంలో వారు అందించిన సేవలను కొనియాడారు. పదవీ విరమణ అనంతరం ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, వ్యాయామం చేస్తూ కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు.

పదవీ విరమణ పొందిన సిబ్బంది వివరాలు:

1. బి. సజన్ లాల్, ఏఎస్ఐ, పీసీఆర్.

1990 సంవత్సరంలో పోలీసు వ్యవస్థలోకి కానిస్టేబుల్‌గా అడుగుపెట్టి, అంచెలంచెలుగా ఎదుగుతూ 2017 సంవత్సరంలో హెడ్ కానిస్టేబుల్‌గా, 2026 సంవత్సరంలో ఏఎస్ఐగా పదోన్నతి పొందారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహించారు. తన సర్వీసులో దాదాపు 30 సంవత్సరాల పాటు పోలీస్ స్టేషన్లలో రైటర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తూ, స్టేషన్‌కు సంబంధించిన కీలకమైన పరిపాలనా విధులను సమర్థవంతంగా నిర్వహించారు. విధుల పట్ల అంకితభావం, క్రమశిక్షణతో పనిచేసినందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన కఠిన సేవా పతకాన్ని అందజేసి గౌరవించింది. ప్రస్తుతం పీసీఆర్ విభాగంలో విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందారు.

2. జాదవ్ దత్తు, ఏఆర్ హెడ్ కానిస్టేబుల్, ఏఆర్ హెడ్ క్వార్టర్స్.

1984 సంవత్సరంలో తెలంగాణ స్పెషల్ పోలీస్ కానిస్టేబుల్‌గా పోలీసు వ్యవస్థలోకి అడుగుపెట్టారు. అనంతరం ఐఎస్‌డబ్ల్యూ, ఎక్సైజ్, గ్రేహౌండ్స్ బలగాల్లో చురుకుగా విధులు నిర్వహించారు. ఆ తర్వాత ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసు బలగానికి బదిలీ అయ్యారు. 2012 సంవత్సరంలో హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందారు. తన సర్వీసులో ఎక్కువకాలం అధికారులకు, ప్రజాప్రతినిధులకు పర్సనల్ సెక్యూరిటీ అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తూ అంకితభావంతో సేవలందించి పదవీ విరమణ పొందారు.

3. జి. సుభాష్, హెడ్ కానిస్టేబుల్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్.

1989 సంవత్సరంలో కానిస్టేబుల్‌గా పోలీసు వ్యవస్థలోకి అడుగుపెట్టి, 2016 సంవత్సరంలో హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహిస్తూ, అధికారులకు సహకరిస్తూ తన బాధ్యతలను చురుకుగా నిర్వర్తించారు. సుదీర్ఘకాలం పాటు పోలీసు శాఖకు సేవలందించి ఈరోజు పదవీ విరమణ పొందారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ముగ్గురు సిబ్బంది పోలీసు శాఖకు అందించిన సేవలను ప్రత్యేకంగా అభినందిస్తూ, వారి పదవీ విరమణ జీవితం ఆయురారోగ్యాలతో, కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిసి కొండరాజు, రిజర్వు ఇన్స్పెక్టర్ డి వెంకటి, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, సభ్యులు వెంకటేశ్వర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సామినేని హత్య కేసు విచారణకు ముఖ్యమంత్రి సిట్ ఏర్పాటుచేసి దర్యాప్తు జరపాలి.మధిర నియోజకవర్గంలో హింసాత్మక రాజకీయల ను ప్రోత్సహిస్తున్న భట్టి.

సి కె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :సిపి సునీల్ దత్ కేసు దర్యాప్తు తీరు ఐపీఎస్ వృత్తికే కళంకం.సిపి సునీల్ దత్ ను సస్పెండ్ చేయాలి.డిప్యూటీ సిఎం దిష్టిబొమ్మ దహనం, అడ్డుకున్న పోలీసులు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హింసాత్మక రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని హింసాత్మక రాజకీయానికి బలైన సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు పాతర్లపాడు మాజీ సర్పంచ్ అమరజీవి సామినేని రామారావు హత్య కేసు దర్యాప్తు పక్కదారి పట్టించేలా సిపి విచారణ సాగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిట్ ఏర్పాటు చేసి విచారణ జరపాలని సిపిఎం పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ఎర్రుపాలెం రింగ్ సెంటర్ వద్ద భట్టి విక్రమార్క దిష్టిబొమ్మ దహనం ను అడ్డుకొని నిరసనలు చేసే హక్కుని పోలీసులు కాలరాచారని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య మండల కార్యదర్శి మద్దాల ప్రభాకరరావు విమర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపి సునీల్ దత్తు కేసు దర్యాప్తు తీరు పక్కదారి పట్టించేదిగా ఉందని అన్నారు. సిపి సునీల్ దత్ ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. సామినేని రామారావు హత్య కేసును సంవత్సర కాలం పాటు సాగదీసి అసలు దోషులను వదిలివేసి ఎవరో నలుగురిని పట్టుకొని వచ్చి వీళ్లేనిరస్తులని చెప్పటం విడ్డూరంగా ఉందని ఎద్దేవ చేశారు. సిపి మల్లు భట్టి విక్రమార్క చెప్పిన స్క్రిప్టును తయారుచేసి హత్య చేసిన దోషులను తప్పించారని విమర్శించారు. ఇప్పటికైనా సిట్ ఏర్పాటు చేసి దర్యాప్తు కొనసాగించాలని అసలు దోషులను పట్టుకొని శిక్షపడేలాగా ముఖ్యమంత్రి చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఎర్ర జెండాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నల్లమోతు హనుమంతరావు, గామాసు జోగయ్య, షేక్ లాల, దూదిగం బసవయ్య, కన్నెబోయిన శ్రీను, నక్క పుల్లారావు, గొబ్బూరి కృష్ణంరాజు, పొట్టేటి నారాయణరెడ్డి, కూడెల్లి నాగేశ్వరరావు, గొల్లపూడి శ్రీహరి నారాయణ,బేతి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

చిన్నమండవ గ్రామంలో పౌర హక్కుపై అవగాహన సదస్సు..

సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి.31-10-2026.

చింతకాని మండలం పరిధిలోని చిన్నమండవ గ్రామంలోని షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పౌర హక్కులపై అవగాహన సదస్సు నిర్వహించవైనది, ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ పర్వ రామచంద్రరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ పౌర హక్కులపై అవగాహన సదస్సు నిర్వహించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి గ్రామంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన ప్రజల్లో చైతన్యం పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తాసిల్దార్ దినపల్లి కరుణశ్రీ మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన పౌర హక్కులపై ప్రజల అవగాహన కలిగి ఉండాలని మీ గ్రామంలో బడిలో గాని దేవాలయంలో గాని ప్రజలందరూ సమానమని ప్రజల మధ్య భేదాభిప్రాయాలు లేకుండా ఉండాలని కోరారు. ఎస్సై నరేష్ మాట్లాడుతూ గ్రామాల్లో కుల వివక్ష , కుల వివక్షత ఎదురైనా కులం పేరు ఎవరైనా తిట్టిన పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేయవచ్చని అలాగే ఏదైనా ఆపదలో ఉన్నప్పుడు 112 ఫోన్ చేసి సంప్రదించవచ్చని అన్నారు.. వసతి గృహ సంక్షేమ అధికారి కొత్త వెంకటేశ్వరరావు షెడ్యూల్ కులాలు అభివృద్ధి శాఖ ద్వారా అందిస్తున్నటువంటి వివిధ పథకాల గురించి మరియు అవగాహన కల్పించారు.. మండలాధికారులను గ్రామస్తులు శాలువతో సన్మానించారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తంగిరాల మాధవి,ఆర్ ఐ ఏకవీర, జిపిఒ లాల్ జాన్ పాషా వార్డ్ మెంబర్స్ గుండ్ల బేబీ రాణి, కాశీమాల సరిత గుండ్ల భద్రమ్మ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు..

5లక్షల రూపాయలు ఎల్ఓసి లెటర్ ను అందజేసిన గద్వాల ఎమ్మెల్యే



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల : ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు మల్దకల్ మండలం బిజ్వారం గ్రామానికి చెందిన గోవిందు s/o సవారన్న కు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన 5లక్షల రూపాయల ఎల్ఓసి లెటర్ ను లిగద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి లి చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగినది.

స్ఫూర్తిదాయకం ఇందిరా పాలనలి

- తరతరాలకు ఆదర్శం ఆమె నాయకత్వం దేశ చరిత్రలో చెరగని సంతకం ఇందిరాగాంధీ గారు
- బోథ్ కాంగ్రెస్ నాయకుల ఘన నివాళులు

సికె.న్యూస్.బోథ్:దేశ సమగ్రతకు ఉక్కు కవచంలా నిలిచి పేదల సంక్షేమమే పాలనకు ప్రాధాన్యంగా భావించి భారత రాజకీయ చరిత్రలో తనకంటూ ప్రత్యేక అధ్యాయాన్ని లిఖించుకున్న భారతరత్న, మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా బోథ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి, దేశానికి ఆమె చేసిన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, ఇందిరాగాంధీ ఒక వ్యక్తి మాత్రమే కాదు ఒక శక్తి, ఒక స్ఫూర్తి, దేశ చరిత్రను మలిచిన ధైర్యానికి ప్రతీక అని కొనియాడారు. దేశ ఐక్యత, సమగ్రత, ఆత్మగౌరవం కోసం ఆమె తీసుకున్న సాహసోపేత నిర్ణయాలు, పేదలు మరియు అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం చేసిన కృషి తరతరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డ గంగా రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి పానుల చంటి, జిల్లా జనరల్ సెక్రటరీ అబ్రార్, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మెరుగు నర్సింహ దాస్, జనరల్ సెక్రటరీ అబూద్, మాజీ ఎంపీటీసీ షేక్, బోథ్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఆలపాటి అచ్యుతానంద్ రెడ్డి, మండల మైనారిటీ అధ్యక్షుడు షేక్ అలీమ్, ఆత్మ డైరెక్టర్ రహీముద్దీన్, వార్డు మెంబర్ షకీర్, సెక్రటరీ నీరజ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దర్యాప్తులో మరింత నాణ్యత ప్రమాణాలు పాటించాలి.

- ప్రతి కేసులోనూ పకడ్బందీగా దర్యాప్తు పూర్తి చేసి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి.
- సాక్ష్యాధారాల సేకరణ, చార్జిషీట్ దాఖలు, కోర్టు విచారణలో ఎలాంటి లోపాలు ఉండకూడదు.
- పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బందికి ఒకరోజు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం.
- శిక్షణ కార్యక్రమంలో పాల్గొని పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.

సికె.న్యూస్. ప్రతినిధి ఆదిలాబాద్:నమోదైన ప్రతి కేసులో సమగ్రంగా, నాణ్యత ప్రమాణాలతో దర్యాప్తు చేపట్టి నేరస్తులకు చట్టప్రకారం శిక్షలు పడేలా అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ సూచించారు. ఈరోజు పోలీసు హెడ్ క్వార్టర్స్ సమావేశ మందిరం నందు ఏర్పాటుచేసిన ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్‌లో నమోదయ్యే ప్రతి కేసును ప్రాధాన్యతతో తీసుకొని, నేరం జరిగిన తీరు, నిందితుల పాత్ర, సంబంధిత సాక్ష్యాధారాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ దర్యాప్తు కొనసాగించాలని తెలిపారు. నేరస్తులకు శిక్షలు పడినప్పుడే బాధితులకు సరైన న్యాయం జరగడంతో పాటు ప్రజల్లో పోలీస్ వ్యవస్థపై మరింత నమ్మకం పెరుగుతుందని పేర్కొన్నారు. దర్యాప్తు ప్రారంభం నుంచి కేసు విచారణ పూర్తయ్యే వరకు ప్రతి అంశాన్ని నిబంధనల ప్రకారం నమోదు చేయాలని, సంఘటనా స్థల పరిశీలన, సాక్షుల వాంగ్మూలాల సేకరణ, సాంకేతిక మరియు ఇతర ఆధారాల సేకరణలో తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కేసుకు సంబంధించిన ప్రతి ఆధారాన్ని చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా సేకరించి భద్రపరచాలని, నిందితుల పాత్రను నిర్ధారించే విధంగా పకడ్బందీ దర్యాప్తు చేపట్టాలని తెలిపారు. చార్జిషీట్ దాఖలు చేసే సమయంలో ఎలాంటి సాంకేతిక లేదా చట్టపరమైన లోపాలు లేకుండా పూర్తి వివరాలతో న్యాయస్థానానికి సమర్పించాలని, కోర్టు విచారణ సమయంలో సాక్షులు సక్రమంగా హాజరయ్యేలా సమన్వయం చేసుకోవాలని తెలిపారు. కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. చిన్న చిన్న కేసులను సైతం నిర్లక్ష్యం చేయకుండా నేర స్వభావాన్ని బట్టి సమర్థవంతంగా దర్యాప్తు చేపట్టి నిందితులకు శిక్షలు పడేలా కృషి చేయాలని తెలిపారు. ముఖ్యంగా మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించి, బాధితులకు అవసరమైన సహకారం అందిస్తూ, నిందితులకు చట్టప్రకారం కఠిన శిక్షలు పడేలా ఆధారాలతో కూడిన దర్యాప్తు పూర్తి చేయాలని సూచించారు. దర్యాప్తు నాణ్యతను మరింత మెరుగుపరచడం, పరిశోధనలో ఎదురయ్యే సమస్యలను అధిగమించడం, కోర్టు విచారణలో కేసులు నిలబడేలా పోలీస్ సిబ్బందికి అవసరమైన అవగాహన కల్పించడం లక్ష్యంగా ఈ ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. జిల్లాలోని డీఎస్పీలు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, పోలీస్ స్టేషన్ అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా, పోలీస్ స్టేషన్ రైటర్లు, సహాయక రైటర్లకు నేరుగా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దర్యాప్తు విధానాలు, కేసుల పరిశోధన, సాక్ష్యాధారాల ప్రాముఖ్యత, చార్జిషీట్ తయారీ, కోర్టు విచారణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. పోలీసు అధికారులు, సిబ్బంది నిరంతరం నూతన విధానాలపై అవగాహన పెంచుకుంటూ, వృత్తి నైపుణ్యాన్ని మెరుగుపరుచుకోవాలని, ప్రతి కేసులో నాణ్యతతో కూడిన దర్యాప్తు చేపట్టి బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి, లీగల్ అడ్వైజర్ సురేందర్, పట్టణ సీఐలు బి. సునీల్ కుమార్, కె. నాగరాజు, రహీం పాషా, ప్రణయ్ కుమార్, ఎస్ఐ వి. విష్ణువర్ధన్, పోలీస్ అధికారులు, స్టేషన్ రైటర్లు, సహాయక రైటర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై మురికి నీరు,

- ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆగ్రహం,
- మురికి నీటిని వదులుతున్న యజమానిపై చర్యలు తీసుకోవాలని,
- ఎల్లమ్మ ఆలయానికి వస్తున్న భక్తులకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని.
- చేగుంట టు గజ్వేల్ రహదారి దుస్థితి,

అక్టోబర్ 31 (సి కే న్యూస్ చేగుంట) : చేగుంట నుండి గజ్వేల్ కి వెళ్లే రహదారి పరిస్థితి దీనస్థితి, చేగుంట మండలం కర్నాల్ పల్లి ఎల్లమ్మ వలయం చిన్నశివునూర్ గ్రామ శివారులో గల ప్రధాన రహదారిపై సమీపంలో ఏర్పడిన పెద్ద గుంతను దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పరిశీలించారు. రహదారిపై ఏర్పడిన గుంతలపై మురికి నీరు నిలువ ఉండడంతో పరిసర ఇళ్ల నుంచి వెలువడుతున్న మురుగునీరు చేరడంతో ఆ ప్రాంతమంతా దుర్గంధభరితంగా మారింది. ప్రధాన రహదారిపై గుంత ఉండటంతో ప్రజలకు వాహనదారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ పరిస్థితిని గమనించిన దుబ్బాక ఎమ్మెల్యే రహదారి దుస్థితిని స్వయంగా పరిశీలించి, సమస్య పరిష్కారంలో అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యం వాహనాలు రాకపోకలు సాగించే ప్రధాన రహదారిపై ఇంత పెద్ద గుంత ఏర్పడినా సంబంధిత అధికారులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. మురుగునీరు రోడ్డుపైకి చేరడం వల్ల స్థానికులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని వారు పేర్కొన్నారు.ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న ఈ సమస్యపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి రహదారిపై గుంతను మరమ్మతు చేయడంతో పాటు మురుగునీరు రోడ్డుపైకి చేరకుండా శాశ్వత పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సర్పంచులు జిల్లా నాయకులు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం

తెలంగాణ వ్యవసాయ కార్మికుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి,బుద్దుల జంగయ్య

రంగారెడ్డి జిల్లా షాద్నగర్ కొందుర్గు సి కె న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 31
కార్మిక హక్కులను కాలరాస్తూ పెద్ద పారిశ్రామికవేత్తలైన ఆదాని,అంబానీలకు సాయ సహకారాలు అందిస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దుల జంగయ్య ఆరోపించారు శనివారం నాడు ఆయన షాద్నగర్ నియోజక వర్గం లోని కొందుర్గు మండల కేంద్రంలో ఏఐటీయూసీ 107 వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరై జెండాను ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ అట్టడుగు కార్మిక వర్గాలైన గ్రామపంచాయతీ కార్మికులు ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్లు మధ్యాహ్నం భోజన కార్మికులు లకు కనీస వేతనం లేదని పీఎఫ్ లేదని పిఎస్ సౌకర్యం లేదని ఇన్సూరెన్స్ లేదని వారితో వెట్టిచాకిరి చేయించుకుని రిటర్మెంట్ అయిన తర్వాత కూడా కనీస పెన్షన్ సౌకర్యం ఇవ్వటం లేదని ఆయన ఆరోపించారు 44 లేబర్ నాలుగు కోడ్లుగా విభజించి అమలుపరుస్తుందని ఆయన ఆరోపించారు కార్మికులు సంఘంలను పెట్టుకునే హక్కును కూడా లేకుండా చేసి,ప్రభుత్వ రంగ సమస్యలన్నిటిని ప్రవేట్ పరం చేసి,ఇదే అభివృద్ధి అని కేంద్ర ప్రభుత్వం చెప్పుకుంటూదాని అని ఆయన ఆరోపించారు,కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు సిద్ధం కావాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఆయన కార్మికులను కోరారు రాజ్యాంగాన్ని రక్షించుకుందాం దేశాన్ని కాపాడుకుందాం అని ఈ సందర్భంగా నినాదించారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి భాగాల నరసింహ జిపి వర్కర్ సీనియర్ మండల అధ్యక్షులు జి యాదయ్య ప్రధాన కార్యదర్శి పామిడి జంగయ్య తో పాటు నాయకులు శీను యాదయ్య రాములు జంగమ్మ చంద్రమ్మ తో పాటు కార్మికులు పాల్గొన్నారు,

అన్నాచెల్లెళ్ల రాజకీయం కోసం ఆదిలాబాద్ ను ఆగం చేస్తున్నారు

- కేటీఆర్,కవిత వాళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఆదిలాబాద్ జిల్లాకు చేసిందేమిటిలి
- చనాక-కోరాట, కుప్టీ, రిజర్వాయర్, చిక్ మాన్ ప్రాజెక్టుల కోసం ఎన్ని నిధులు కేటాయించారు
- సిరిసిల్ల సిద్దిపేట గజ్వేల్-ఆదిలాబాద్ , బోథ్ నియోజకవర్గాల అభివృద్ధి నిధుల కేటాయింపు పైన బహిరంగ చర్చకు సిద్ధమా?
- అదిలాబాద్ జిల్లా ప్రజలకు క్షమాపణ చెప్పిన తర్వాతనే కేటీఆర్ జిల్లాలో పర్యటించాలి
- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి

సికె.న్యూస్. ప్రతినిధి ఆదిలాబాద్:గత బీఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలలో ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు కేటాయించిన నిధులపై, సిద్దిపేట సిరిసిల్ల గజ్వేల్ నియోజకవర్గాల నిధులపై శ్వేతపత్రం విడుదల చేసిన తర్వాతే బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించాలని, లేకపోతే ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి డిమాండ్ చేశారుకల్వకుంట్ల కుటుంబ పంపకాల గొడవను రాష్ట్ర ప్రజల గొడవగా చిత్రీకరించే ప్రయత్నం కేటీఆర్ కవిత చేస్తున్నారని, ఆధిపత్యం కోసం అన్నా చెల్లెలు చేస్తున్న రాజకీయ యాత్రలో ఆదిలాబాద్ జిల్లా ప్రజలు ఆగం కావద్దని పిలుపునిచ్చారురాష్ట్ర ప్రభుత్వ కరువు నివారణకు, రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్ళిస్తుందని, కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి కరువు నివారణ చర్యల కోసం తీసుకురావాల్సిన నిధులపై కలిసి పోరాటం చేయాల్సింది పోయి, రైతులతో రాజకీయం చేయడానికి కేటీఆర్ ఆదిలాబాద్ జిల్లాలో పర్యటిస్తున్నారని విమర్శించారుముఖ్యంగా ఆదిలాబాద్ జిల్లాలో నిరుద్యోగ యువతను తయారు చేసింది గత ప్రభుత్వమేనని, ఆ ప్రభుత్వ హయాంలో ఆదిలాబాద్ జిల్లాకు న్యాయంగా దక్కవలసిన గిరిజన యూనివర్సిటీ, కేంద్ర ప్రభుత్వం జారీ చేసే రూసా పథకంలో భాగంగా రావలసిన యూనివర్సిటీ, ఇంజనీరింగ్ కళాశాల, టెక్స్టైల్ పార్క్ రాకుండా అడ్డుకున్నది కేటీఆర్ అని దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు
సాగు తాగునీటి రంగంలో చనాక కోరాట ప్రాజెక్టు, కుప్టీ రిజర్వాయర్లకు నిధులు ఇవ్వకుండా రైతులను అరిగోస పెట్టింది టిఆర్ఎస్ పార్టీ అని తెలియజేశారు
ఆదిలాబాద్ జిల్లాను విద్యాపరంగా, వైద్యపరంగా, పారిశ్రామికంగా, వ్యవసాయపరంగా, సాగునీటి రంగంలో, చివరికి పర్యాటక రంగంలో కూడా వెనక్కి నెట్టింది గత ప్రభుత్వమేనని ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్యేలకు గత ప్రభుత్వాల్లో సరైన గుర్తింపు ఇవ్వకపోగా నేడు ఇక్కడ యాత్రలు చేయడం హాస్యాస్పదమని దీనికి మొదలు కేటీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అబ్రార్, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నరసింహ దాస్, ఆత్మ డైరెక్టర్ రహీముద్దీ, అబూద్, మాజీ ఎంపిటిసి శేఖర్ రజియా బేగం నాజర్ అహ్మద్, సీనియర్ వార్డు సభ్యులు షేక్ షాకీర్ ,మండల అధికార ప్రతినిధి అచ్యుతానంద రెడ్డి, మైనార్టీ మండల అధ్యక్షుడు హాలీమోద్దిన్, నీరజ, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

మాజీ ప్రధానమంత్రి.ఇందిరా గాంధీ గారి ఆశయాలు, త్యాగాలు దేశ ప్రజలకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకం -- డాక్టర్ నరేష్ జాదవ్ గారూ

సికె.న్యూస్. ప్రతినిధి. ఆదిలాబాద్
ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో స్వర్గీయ ఇందిరా గాంధీ గారి వర్ధంతి సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకుల తో కలిసి ఘన నివాళులు అర్పించిన డీసీసీ డా నరేష్ జాదవ్ గారు
'ఛలో ఢిల్లీ -- ఓట్ బచావో, దేశ్ బచావో' కార్యక్రమంలో భాగంగా ఆదిలాబాద్ జిల్లా నుంచి ఢిల్లీకి చేరుకున్న జిల్లా కాంగ్రెస్ నాయకులు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్ గారి నాయకత్వంలో ఈరోజు ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో భారత మాజీ ప్రధానమంత్రి, ఉక్కు మహిళ స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ గారి వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.
ఈ సందర్భంగా డాక్టర్ నరేష్ జాదవ్ గారు మాట్లాడుతూ స్వర్గీయ ఇందిరా గాంధీ గారు దేశ సమగ్రత, సమైక్యత, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప నాయకురాలని కొనియాడారు. దేశ ప్రధానిగా ఆమె తీసుకున్న సాహసోపేత నిర్ణయాలు, పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు.
ముఖ్యంగా ఇందిరా గాంధీ గారు తీసుకున్న బ్యాంకుల జాతీయకరణ నిర్ణయం దేశ ఆర్థిక వ్యవస్థలో ఒక విప్లవాత్మక మార్పు అని గుర్తుచేశారు. అప్పటివరకు కేవలం కొద్దిమంది సంపన్నులకే పరిమితమైన బ్యాంకింగ్ వ్యవస్థను, సాధారణ ప్రజలకు, రైతులకు, చిన్న వ్యాపారులకు అందుబాటులోకి తెచ్చిన ఘనత ఆమెదేనని కొనియాడారు. 'గరీబీ హటావో' నినాదంతో భూ సంస్కరణలు అమలు చేసి, భూమి లేని నిరుపేదలకు, దళితులకు వేలాది ఎకరాల భూములను పంపిణీ చేయడం ద్వారా గ్రామీణ పేదల జీవితాల్లో ఆమె వెలుగులు నింపారని అన్నారు .
దేశ ఐక్యత, సమగ్రత కోసం ఇందిరా గాంధీ గారు చేసిన త్యాగం అసమానమైనదని, ఆమె ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దేశం కోసం నిలబడిన ధైర్యసాహసాలు ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.
నేటి రాజకీయ పరిస్థితుల్లో రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య హక్కులు, ఓటు హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పోరాటం ఇందిరా గాంధీ గారి ఆశయాలకు అనుగుణంగా కొనసాగుతోందని తెలిపారు. ఓటు హక్కు అనేది ప్రజాస్వామ్యానికి పునాది అని, ప్రతి ఓటు విలువను కాపాడుకోవడం మనందరి కాంగ్రెస్ నాయకుల బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి గారు,మాజీ డీసీసీ అధ్యక్షులు సాజిద్ ఖాన్ గారూ , డాక్టర్ వెన్నెల గద్దర్ గారితో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రజాసేవే లక్ష్యంగా భూక్య జంపన్న

- "కంటి చూపు లోపం ఉన్న కుటుంబానికి తన అడుగు ఆ ఇంటికి ఒక వెలుగు."
- "ములుగు జిల్లాలో మానవత్వం చాటుకున్న బి.ఆర్.ఎస్ నాయకుడు"
- "ప్రచార ఆర్భాటాలకు దూరంగా.. ప్రజల సమస్యలకు చేరువగా.. ములుగులో పెరుగుతున్న ఆదరణ!"
- "జిల్లా రాజకీయాల్లో పెరుగుతున్న ఫాలోయింగ్!"
- "విద్య, వైద్యం ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండాలి!"
- "అధికార పార్టీ బెదిరింపులను సైతం పూలబాటగా మార్చే శాంతి దూత భూక్య."
- "ప్రజలే బలం.. సేవే లక్ష్యం.. నిజాయితీయే ఆయుధం.. ఇదే భూక్య జంపన్న ప్రస్థానం!"

"ములుగు జిల్లా సీకే న్యూస్ ప్రతినిధి భార్గవ్"ములుగు: రాజకీయాల్లో పదవులు, హోదాల కంటే ప్రజల మధ్య ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకునే నాయకులకే ప్రత్యేక గుర్తింపు లభిస్తుంది. ఇదే తరహాలో ప్రచార ఆర్భాటాలకు దూరంగా ఉంటూ ప్రజలకు చేరువవుతున్న బి.ఆర్.ఎస్ నాయకుడు భూక్య జంపన్న ప్రస్తుతం ములుగు జిల్లా రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారుతున్నారు..కంటి చూపు మందగించి ఇబ్బందులు ఎదుర్కొంటున్న వృద్ధ మహిళలకు అండగా నిలిచి, వారికి తనవంతు సహాయ సహకారాలు అందించడం ద్వారా జంపన్న మానవత్వాన్ని చాటుకుంటున్నారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పేద ప్రజలకు అండగా నిలవాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్న ఆయన తీరు స్థానిక ప్రజల్లో ఆదరణను పెంచుతున్నట్లు తెలుస్తోంది..సాధారణంగా రాజకీయ నాయకులు చేసే సేవా కార్యక్రమాలకు ప్రచారం కల్పించుకోవడం పరిపాటిగా మారిన ప్రస్తుత పరిస్థితుల్లో, భూక్య జంపన్న మాత్రం ప్రజల అవసరాలకు స్పందిస్తూ తనదైన శైలిలో ముందుకు సాగుతున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజలకు అవసరమైన సమయంలో అందుబాటులో ఉండటం, వారి సమస్యలపై స్పందించడం ఆయన రాజకీయ ప్రయాణానికి ప్రత్యేకతగా నిలుస్తున్నాయి...ఇటీవల బి.ఆర్.ఎస్ పార్టీలో జిల్లా స్థాయి నాయకుడిగా గుర్తింపు పొందుతున్న భూక్య జంపన్నకు కార్యకర్తలు, ప్రజల్లో ఆదరణ పెరుగుతోందనే చర్చ రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. జిల్లా స్థాయి ముఖ్య నాయకులకు దీటుగా కార్యకర్తల మద్దతు సంపాదిస్తున్నారా? అనే ప్రశ్నలు సైతం ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. అయితే ప్రజల్లో ఆయనకు లభిస్తున్న ఆదరణ రానున్న రోజుల్లో ఎలాంటి రాజకీయ పరిణామాలకు దారితీస్తుందో వేచి చూడాల్సిందే..ములుగు జిల్లాలో విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం మరింత ప్రాధాన్యత ఇవ్వాలని భూక్య జంపన్న కోరుతున్నారు. పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందడంతో పాటు, ప్రతి ఒక్కరికీ మెరుగైన విద్య అందుబాటులో ఉండాలని డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యంగా మారుమూల గ్రామాల్లో నివసించే గిరిజన, పేద కుటుంబాలకు ప్రభుత్వ వైద్య సేవలు మరింత చేరువ కావాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడుతున్నారు..
ప్రజా సమస్యలపై స్పందిస్తూ, ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ సాగుతున్న భూక్య జంపన్న ప్రయాణం ములుగు జిల్లా రాజకీయాల్లో ఎలాంటి గుర్తింపును సంపాదించుకుంటుందో రానున్న రోజుల్లో తేలనుంది. ప్రజల ఆదరణే నాయకుడికి అసలైన బలమనే మాటను ఆయన సేవా కార్యక్రమాలు మరోసారి గుర్తుచేస్తున్నాయి..అధికారం అండగా లేకపోయినా ప్రజల అభిమానం అండగా నిలుస్తుంది.. బెదిరింపులకు భయపడని ధైర్యం, విమర్శలకు వెనుకడుగు వేయని నిబద్ధత ఆయన సొంతం. కక్ష సాధింపులకు కుంగిపోకుండా, ప్రజాసేవనే తన మార్గంగా ఎంచుకున్న నాయకుడు భూక్య జంపన్న...అడ్డంకులు ఎదురైనా అడుగు ఆగదు.. అవమానాలు ఎదురైనా ఆశయం మారదు.. బెదిరింపులు ఎదురైనా ప్రజల పక్షాన నిలబడే ధైర్యమే ఆయన బలం. పదవుల కోసం కాదు.. ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకోవడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న శాంతిదూత...భయపెట్టాలని చూస్తే మరింత బలంగా నిలబడతాడు.. అడ్డుకోవాలని చూస్తే ప్రజల మధ్య మరింత చేరువవుతాడు.. ఇదే భూక్య జంపన్న ప్రత్యేకత... రాబోయే రోజుల్లో అధిష్టానం మరియు జిల్లా నాయకుల సమయం పై భూక్య రాజకీయ భవిష్యత్తు బలాపేతం కానుందా. వేచి చూడాల్సిందే..

కోర్టు వాయిదాలకు డుమ్మా..

- నిందితుడిపై ఎన్‌బీడబ్ల్యూ
- వారెంట్ జారీ చేసిన ఖమ్మం రెండో ఫాస్ట్‌ట్రాక్ కోర్టు.. అమలు చేసిన ఏన్కూరు పోలీసులు

సీకే న్యూస్ ఖమ్మం ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు అక్టోబర్ 31 2026: కోర్టు విచారణకు నిర్ణయించిన వాయిదాలకు హాజరుకాకపోవడంతో నిందితుడిపై నాన్ బెయిలబుల్ వారెంట్ (ఎన్‌బీడబ్ల్యూ) జారీ అయింది. దీంతో ఏన్కూరు పోలీసులు వారెంట్‌ను అమలు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకుని, న్యాయస్థానం ఆదేశాల మేరకు సబ్‌జైలుకు తరలించారు.పోలీసుల వివరాల ప్రకారం.. ఏన్కూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో క్రైమ్ నంబర్ 19/2026 కింద బీఎన్ఎస్, పోక్సో చట్టం ప్రకారం నమోదైన కేసులో చల్లా ఎల్లయ్య (32) నిందితుడిగా ఉన్నాడు. విచారణకు సంబంధించి పలు వాయిదాలకు హాజరుకాకపోవడంతో అక్టోబర్ 30న ఖమ్మం రెండో ఫాస్ట్‌ట్రాక్ సెషన్స్ కోర్టు ఆయనపై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. అక్టోబర్ 31న పోలీసులు వారెంట్‌ను అమలు చేసి నిందితుడిని కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం ఆదేశాల మేరకు జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు.కోర్టు వాయిదాలకు తప్పనిసరిగా హాజరుకావాలని, న్యాయస్థానం ఆదేశాలను పాటించాలని కల్లూరు సబ్ డివిజన్ ఏసీపీ వసుంధర యాదవ్ ఐపీఎస్ సూచించారు. మహిళలు, బాలికలు, చిన్నారులపై జరిగే నేరాల నియంత్రణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

కంటైనర్ లారీని వెనుకనుడి ఢీకొన్న ఆర్టీసీ బస్సు

- నాగర్‌కర్నూల్ డిపోకు చెందిన ఆర్ టీ సీ వెనక నుండి ఢీ కొట్టిన బస్సు
- ట్రాఫిక్‌లోనూ ఆగని వేగం.. కంటైనర్‌ను ఢీకొన్న బస్సు
- వై జంక్షన్ వద్ద ప్రమాదం.. పలువురు ప్రయాణికులకు గాయాలు
- ప్రాణనష్టం లేకపోవడంతో ఊపిరిపీల్చుకున్న అధికారులు

షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సీకే న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 31:రంగారెడ్డి జిల్లా కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని వై జంక్షన్ వద్ద శనివారం సాయంత్రం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. నాగర్‌కర్నూల్ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న టీజీ31జెడ్ 6789 నంబర్ గల ఆర్టీసీ బస్సు ట్రాఫిక్‌లో ముందున్న కంటైనర్ లారీని వెనుక నుంచి ఢీకొట్టింది.
సాయంత్రం సుమారు 6:20 గంటల సమయంలో వై జంక్షన్ వద్ద వాహనాల రద్దీతో ట్రాఫిక్ నిలిచిపోయింది. ఈ క్రమంలో బస్సు కంటైనర్ లారీని ఢీకొనడంతో పలువురు ప్రయాణికులకు గాయాలయ్యాయి. అయితే ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో ప్రయాణికులు, స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు.
బస్సు డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. సమాచారం అందుకున్న ట్రాఫిక్ పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

షాద్నగర్ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి

మాతా శిశు మరణంపై జిల్లా వైద్యాధికారిణి ఆకస్మిక తనిఖీ

షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో కేసు వివరాలు, వైద్యుల విధులపై విచారణ.. కలెక్టర్‌కు నివేదిక

షాద్నగర్ నియోజకవర్గం రంగారెడ్డి జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 31 రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణి, కడుపులోని శిశువు మృతి చెందిన ఘటనపై జిల్లా వైద్యాధికారులు స్పందించారు. ఈ ఘటనపై రంగారెడ్డి జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి (డీసీహెచ్ఎస్) డాక్టర్ అనురాగిణి రెడ్డి శనివారం ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి విచారణ చేపట్టారు. ప్రసవం కోసం వచ్చిన గర్భిణికి సకాలంలో వైద్యం అందలేదన్న కుటుంబ సభ్యుల ఆరోపణల నేపథ్యంలో ఈ తనిఖీ ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సందర్భంగా సంబంధిత కేసు పత్రాలు, వైద్య చికిత్స వివరాలు, విధుల పట్టికలను ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విష్ణువర్ధన్, మత్తుమందుల వైద్యురాలు డాక్టర్ స్వాతితో పాటు ఇతర వైద్యులు, విధుల్లో ఉన్న సిబ్బందిని విడివిడిగా విచారించి వివరణలు సేకరించారు. గర్భిణి ఆసుపత్రికి వచ్చినప్పటి నుంచి అందించిన వైద్యం, ఆమె ఆరోగ్య పరిస్థితిని అంచనా వేసిన విధానం, మెరుగైన వైద్యం కోసం తరలించడంలో జరిగిన పరిణామాలపై వివరాలు తెలుసుకున్నారు. వైద్య సేవల్లో నిర్లక్ష్యాన్ని ఏమాత్రం సహించేది లేదని డీసీహెచ్ఎస్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. సమయపాలన పాటించకుండా, విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి పూర్తి నివేదికను జిల్లా కలెక్టర్‌కు సమర్పిస్తామని, విచారణలో బాధ్యులుగా తేలిన వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. తల్లీబిడ్డల ప్రాణాలకు సంబంధించిన వైద్య సేవల్లో ఎలాంటి నిర్లక్ష్యానికీ తావుండకూడదని స్పష్టం చేశారు. ఈ తనిఖీలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విష్ణువర్ధన్, డాక్టర్ స్వాతి, ఇతర వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

పట్టభద్రుల నమోదు వేగవంతం చేయండి

షాద్నగర్ నియోజకవర్గం సీకే న్యూస్ కొందుర్గు ప్రతినిధి అక్టోబర్ 31పట్టభద్రుల ఎన్నికల ఓటు హక్కు కోసం అర్హులైన పట్టభద్రులను గుర్తించి వారి ఓటు హక్కు కోసం నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని మండల మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, టిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు ఎదిరా రామకృష్ణ లు కార్యకర్తలను కోరారు.
శనివారం నాడు స్థానిక తెలంగాణ భవన్లో ఏర్పాటుచేసిన సమీక్ష సమావేశంలో వారు గ్రామాల వారీగా పట్టభద్రుల నమోదు ప్రక్రియను పరిశీలించారు. 2023 అక్టోబర్ 31వ తేదీలోగా పట్టబద్రులుగా పూర్తిచేసిన వారిని గుర్తించి ఇంటింటికి వెళ్లి ఎమ్మెల్సీ ఎన్నికల,ఓటు,హక్కువినియోగించుకునేందుకు వారికి వివరించి నమోదు చేయించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దర్గా రామచంద్రయ్య, ఎర్రం రాజారామేశ్వర్ రెడ్డి, జమాల్పూర్,నరేందర్,సి.చంద్రశేఖర్, జనార్ధన్ గౌడ్, గొల్ల శేఖర్, జి రాజు, కుమ్మరి బాలరాజు, న్యాయవాది మల్లేష్, సచిన్, ముత్యాలు, శ్రీకాంత్ , ప్రవీణ్, మచ్చేందర్ గౌడ్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ం

సర్దార్ కు ఘన నివాళి

మధిర అక్టోబర్ 31(సికె న్యూస్) మధిర స్విమర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి జయంతి వేడుకలు ఘనంగా జరిపారు.
ఉపాధ్యక్షులు లింగంపల్లి అప్పారావు, ఆ దూరి అబ్రహం మాట్లాడుతూ....సర్దార్ వల్లభాయ్ పటేల్ 1875 అక్టోబర్ 31న గుజరాత్ లోని నడియాడ్ లో జన్మించారు.
ఆయన లండన్ లో బారిస్టర్ చదివి, భారత్ కు వచ్చి స్వాతంత్ర్య ఉద్యమంలో చేరారు.1918లో ఖేడా సత్యాగ్రహం, 1928లో బార్డోలీ సత్యాగ్రహం తో ఆయనకు దేశవ్యాప్త గుర్తింపు వచ్చింది. బార్డోలీ విజయం తర్వాత మహిళలు ఆయనకు సర్దార్ అనే బిరుదు ఇచ్చారు.
ఆయనను ఉక్కు మనిషి (×ఱశీఅ మ్ఱఅ శీ ×అఙఱa) అని కూడా పిలుస్తారు.స్వాతంత్ర్యం తర్వాత భారత తొలి ఉప ప్రధాని, తొలి హోం మంత్రిగా పనిచేశారు.ఆయన గొప్పతనం 562 సంస్థానాలు భారత్ లో విలీనం చేయడం.నిజాం నుంచి హైదరాబాద్ ను విముక్తి చేయడానికి 1948లో ఆపరేషన్ పోలో నడిపించింది ఆయనే.
భారతదేశ ఐక్యతకు పునాది వేసిన నాయకుడిగా ఆయన్ను గౌరవిస్తారు.ఆయన జయంతిని ప్రతి ఏటా అక్టోబర్ 31న జాతీయ ఐక్యతా దినోత్సవంగా గా, గుజరాత్ లోని ఆయన 182 మీటర్ల విగ్రహాన్ని స్టాట్యూ ఆఫ్ యూనిటీ గా స్మరిస్తారు.ఈ కార్యక్రమంలోపల్లపోతుల ప్రసాద్ ఇన్ స్టైల్ రాము మునగాల తిరుపతిరెడ్డి షేక్ జానీ య రమలకోటిరెడ్డి శాఖమూరి బ్రహ్మయ్య మేకల ఉపేంద్ర వేమిరెడ్డి పిచ్చిరెడ్డి దాచేపల్లి రాము నీరుకొండ మురళి వాసంశెట్టి జనార్దన్ వట్టే సైదులు చలువాది వరుణ్ లింగాల శ్రీనివాస్ ఆర్ట్ ఇన్ స్టైల్ తదితరులు పాల్గొన్నారు.

కర్నాటి బోసుకు నివాళులర్పించిన కర్నాటి రామారావు

మధిర అక్టోబర్ 31(సికె న్యూస్)కర్నాటి బోసు సంస్మరణ సభ ఖమ్మం నగరంలోని మోబిలి పాపిరెడ్డి కన్వెన్షన్ హాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలువురు కుటుంబ సభ్యులు, బంధుమి త్రులుహాజరయ్యారు. ఈ సందర్భంగా కర్నాటి రామారావు కర్నాటి బోసు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయనతో తమకున్న అనుబంధాన్ని, పరిచయాలనుగుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా కర్నాటి బోసు చేసిన మంచి పనులు, సమాజంలో ఆయనకు ఉన్న పరిచయాలు, అందరితో కలిసిమెలిసి ఉండే విధానాన్ని స్మరించుకున్నారు. ఆయనతో గడిపిన అనుభవాలను గుర్తుచేసుకుంటూ ఆయన మరణం కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు తీరని లోటని పేర్కొన్నారు. అనంతరం కర్నాటి బోసు కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పరుచూరి హరినాథ్, పరుచూరి బోస్, కర్నాటి రమేష్ బాబు, కర్ణాటక చంద్రశేఖర్

సామినేని రామారావు గారి మృతి బాధాకరం.. విచారణ పూర్తికాకముందే

భట్టి విక్రమార్క దిష్టిబొమ్మ దహనం చేయడం సరికాదు

- మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయకుమార్బి
- సామినేని రామారావు గారి మృతి పట్ల కాంగ్రెస్ పార్టీకి తీవ్ర విచారం
- పోలీసులు నిందితులను గుర్తించి పట్టుకున్నారు.. తదుపరి న్యాయ ప్రక్రియలో భాగంగా కోర్టుకు అప్పగించనున్నారు
- విచారణ జరుగుతున్నపుడు భట్టి విక్రమార్కపై ఆరోపణలు చేస్తూ దిష్టిబొమ్మ దహనం చేయడం సరికాదు
- బాధిత కుటుంబానికి న్యాయం జరగాలన్నదే కాంగ్రెస్ పార్టీ ఆకాంక్ష

మధిర అక్టోబర్ 31(సికె న్యూస్)మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయకుమార్ మాట్లాడుతూ.. సీపీఎం సీనియర్ నాయకులు సామినేని రామారావు మృతి అత్యంత బాధాకరమైన ఘటన అని, వారి కుటుంబానికి న్యాయం జరగాలన్నదే కాంగ్రెస్ పార్టీ ఆకాంక్ష అని స్పష్టం చేశారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు ఇప్పటికే నిందితులను గుర్తించి పట్టుకున్నారని, చట్టపరమైన ప్రక్రియలో భాగంగా వారిని కోర్టుకు అప్పగించనున్నారని తెలిపారు. పోలీసుల విచారణ, న్యాయపరమైన ప్రక్రియ కొనసాగుతున్న తరుణంలో సీపీఎం పార్టీ నాయకులు సంయమనం పాటించాల్సిన అవసరం ఉందన్నారు.
పోలీసులు నిందితులను పట్టుకుని చట్టం ముందు నిలబెట్టే ప్రయత్నం చేస్తున్న సమయంలో, విచారణ పూర్తికాకముందే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పై ఆరోపణలు చేయడం, ఆయన దిష్టిబొమ్మను దహనం చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఒకవైపు నిందితులను పోలీసులు పట్టుకున్నారని చెబుతూనే, మరోవైపు సీపీఎం పార్టీ పదేపదే రాజకీయ ఆరోపణలు చేయడం బాధ్యతాయుతమైన విధానం కాదన్నారు.
సీపీఎం నాయకులు జిల్లా ఎస్పీ సునీల్ దత్ వంటి పోలీసు అధికారులపై ఆరోపణలు చేయడం కూడా సరికాదన్నారు. పోలీసులు తమ విధులను చట్టపరంగా నిర్వహిస్తున్నప్పుడు వారికి విచారణ పూర్తి చేసే అవకాశం ఇవ్వాలని సూచించారు. ముఖ్యంగా ఎమ్మెల్సీ ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో సీపీఎం పార్టీ నాయకులు భట్టి విక్రమార్క దిష్టిబొమ్మ దహనం చేయడం వెనుక రాజకీయ ఉద్దేశాలు ఉన్నాయనే అనుమానాలు కలుగుతున్నాయని అన్నారు. సామినేని రామారావు మృతిని రాజకీయ విమర్శలకు వేదికగా మార్చడం సరికాదని, సీపీఎం పార్టీ నాయకులు వాస్తవాలను గౌరవించాలని కోరారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నాలుగు దశాబ్దాలుగా మధిర నియోజకవర్గ ప్రజలకు సేవలందిస్తున్న నాయకులని, అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ఆయనపై ఆధారాలు లేని ఆరోపణలు చేయడం తగదన్నారు.
సామినేని రామారావు మృతి కేసులో నిజానిజాలు న్యాయస్థానం ముందు తేలాలని, పోలీసులు పట్టుకున్న నిందితులకు చట్టప్రకారం శిక్ష పడాలని, బాధిత కుటుంబానికి న్యాయం జరగాలని అన్నారు. సీపీఎం పార్టీ దిష్టిబొమ్మలు దహనం చేయడం, రాజకీయ ఆరోపణలు చేయడం వల్ల న్యాయం జరగదని, చట్టంపై నమ్మకం ఉంచి పోలీసుల విచారణకు, న్యాయ ప్రక్రియకు సహకరించాలని పారుపల్లి విజయకుమార్ పేర్కొన్నారు.
ఈ సమావేశంలో మధిర మున్సిపల్ చైర్పర్సన్ సామినేని సుజాత రామనాథంలి, జిల్లా కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మిర్యాల వెంకటరమణ గుప్తా, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తుమాటి నవీన్ రెడ్డి, రంగా శీను, కోట డేవిడ్, ఈది అనిల్, లక్ష్మారెడ్డి, బిట్రా ఉద్దండయ్య, ముప్పా వెంకయ్య బాబు, తన్నీరు రామకృష్ణ, చిలివేరు బుచ్చిరామయ్య, జాకీర్ హుస్సేన్, గుండా వీరారెడ్డి, లింగంపల్లి అప్పారావు, గద్దల నాని, దూదేకుల జానీ, దోర్నాల రవి, మైలవరపు చక్రి తదితరులు పాల్గొన్నారు.

ఉక్కు మహిళ ఇందిరా గాంధీకి ఘన నివాళులు

మధిర అక్టోబర్ 31(సికె న్యూస్)భారత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న శ్రీమతి ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయకుమార్ ఆధ్వర్యంలో నివాళులర్పించే కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా పారుపల్లి విజయకుమార్, మధిర మున్సిపల్ చైర్పర్సన్ సామినేని సుజాత రామనాథం, జిల్లా కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మిర్యాల వెంకటరమణ గుప్తా ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.
దేశ సమగ్రత, సార్వభౌమత్వం, ఆర్థికాభివృద్ధి, పేదల సంక్షేమం కోసం ఇందిరా గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ధైర్యం, దృఢ సంకల్పం, నాయకత్వ పటిమతో ఎన్నో సవాళ్లను ఎదుర్కొని దేశానికి సేవలందించిన ఆమె భారత రాజకీయ చరిత్రలో చెరగని ముద్ర వేశారని కొనియాడారు.
దేశ స్వాతంత్ర్య ఉద్యమం నుంచి నేటి వరకు ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, పేదల సంక్షేమమే లక్ష్యంగా సాగుతున్న భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రస్థానంలో ఇందిరా గాంధీ పాత్ర ఎంతో కీలకమైనదని, ఆమె ఆశయాలు కాంగ్రెస్ శ్రేణులకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తుమాటి నవీన్ రెడ్డి, రంగా శీను, కోట డేవిడ్, ఈది అనిల్, లక్ష్మారెడ్డి, బిట్రా ఉద్దండయ్య, ముప్పా వెంకయ్య బాబు, చల్లా శ్రీనివాసరెడ్డి, చెలివేరు బుచ్చిరామయ్య, జాకీర్ హుస్సేన్, గుండా వీరారెడ్డి, లింగంపల్లి అప్పారావు, గద్దల నాని, దూదేకుల జానీ తదితరులు పాల్గొన్నారు.

అసలు దోషులను కాపాడేందుకేబిబి కొత్త నాటకాలు

- శీలం నరసింహారావు
- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు

మధిర అక్టోబర్ 31(సికె న్యూస్)సిపిఎం సీనియర్ నాయకులు సామినేని రామారావు హత్యకు సంబంధించి తప్పించేందుకే భట్టి విక్రమార్క ప్రోత్బలంతో జిల్లా సీపీ సునీల్ దత్ కొత్త నాటకానికి తెర తీశారని అన్నారు. ఇలాంటి సాధారణ వ్యక్తులను అరెస్టు చేయడానికి కేసరిశోధించడానికి ఆధారాన్ని సేకరించడానికి మీకు సంవత్సరం కాలం పట్టిందా ?అని ప్రశ్నించారు. ఆర్థిక లావాదేవీలు కారణంగా కనిపిస్తున్నాయని ప్రాథమికంగా ప్రకటన చేశారు హంతకులకు సామినేని రామారావు కి ఉన్న ఆర్థిక లావాదేవీలు ఏంటో ఇప్పటికే బయట పెట్టవచ్చు కదా? ఎమ్మెల్సీ ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో సామినేని రామారావు హత్య జరిగి సంవత్సరకాలం పూర్తవుతున్న సందర్భంగా సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమం పోలీసుల అసమర్థతను బట్టి హత్య రాజకీయాలను ప్రజలకు తెలియజేయడం కార్యక్రమంలో నిర్ణయించుకోవడం జరిగిందని అందుకోసం హత్యకు సంబంధం లేని వ్యక్తులను ముందుకు తీసుకువచ్చి అసలు నేరస్తులను కాపాడవచ్చు అని ఈ కొత్త నాటకానికి తెర తీశారని అన్నారు. హత్య రాజకీయాలను మధిర నియోజకవర్గ ప్రజలు ఎప్పటికీ ఆమోదించరని తెలియజేశారు. నిరసన తెలియజేస్తూ మల్లు భట్టి విక్రమార్క దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి పడకంటి మురళి మల్లారం మాజీ సర్పంచ్ ఉపేంద్ర రావు ఓట్ల శంకర్రావు పుచ్చకాయల కిషోర్ పెంటి వెంకటరావు పద్దరావు మధు బాణసేని వెంకట నరసయ్య కాలసాని కృష్ణ షేక్ సైదులు అంగదాల అమరయ్య ఎస్కె రహీం అల్లూరి నాగేశ్వరరావు నాయుడు శ్రీరాములు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు. దిష్టిబొమ్మ దగ్గం అవుతుందగానే పోలీసులు దిష్టిబొమ్మను లాక్కొని దగ్గం చేయకుండా అడ్డుకోవడం నిరసన తెలియజేసే ప్రజాస్వామ్య హక్కును కాలరాయటమే అన్నారు.

రాష్ట్రస్థాయి మహిళా కబడ్డీ పోటీలలో పాల్గొన్న శ్రీనిధ జూనియర్ కళాశాల విద్యార్థి హనీ

మధిర అక్టోబర్ 31(సికె న్యూస్)73వ రాష్ట్రస్థాయి మహిళా కబడ్డీ ఛాంపియన్షిప్ పోటీలు లో ఖమ్మం జిల్లా జట్టు మూడవ బహుమతి సాధించినది. ఖమ్మం జిల్లా జట్టులో మధిర శ్రీనిధి జూనియర్ కాలేజ్ లో ఎంపీసీ సెకండ్ ఇయర్ చదువుతున్న విద్యార్థి హనీ జట్టులో కీలక పాత్ర పోషించి బెస్ట్ ప్లేయర్ అవార్డు ను సాధించినది.
హనీ కు శ్రీనిధి విద్యా సంస్థల చైర్మన్ అనిల్ కుమార్ నెహ్రూ మరియు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రమేష్, కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు అభినందనలు తెలిపినారు.

ప్రతి పట్టభద్రుడూ ఓటరుగా నమోదు చేసుకునేలా చూడాలి....

ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదు ప్రక్రియపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన ముఖ్య అతిథి ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్,స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ డా.ఆంజనేయ గౌడ్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బాసు హనుమంతు నాయుడు

సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :ఈరోజు గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల కేంద్రంలోని మహబూబ్ నగర్ – హైదరాబాద్ – రంగారెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ నమోదు ప్రక్రియపై నిర్వహించిన కేటీ దొడ్డి,ధరూర్ మండల స్థాయి పార్టీ శ్రేణుల సమావేశానికి హాజరై, పట్టభద్రుల ఓటర్ నమోదు ప్రాముఖ్యతను వివరిస్తూ శ్రేణులకు దిశ నిర్దేశం చేశారు.....
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....
పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక ల్లో అందరూ కష్టపడి పనిచేస్తే బీఆర్ఎస్ అభ్యర్థి విజయం ఖాయమని వారు స్పష్టం చేశారు....
ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలంటే ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేయించుకోవాలని ఆయన కోరారు. పార్టీ శ్రేణులు మహబూబ్ నగర్ – హైదరాబాద్ – రంగారెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి త్వరలో జరగబోయే ఎన్నికలకు సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపు కొరకు నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా కృషి చేయాలని, ప్రతి పట్టభద్రుడిని కలిసి ఓటు అభ్యర్థించాలని కోరారు....
పట్టభద్రులు ఉచితంగా నమోదు చేసుకునేందుకు నియోజకవర్గంలోని వివిధ మండల కేంద్రాలలో ఉచిత ఓటర్ నమోదు సెంటర్లు ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.....బి
ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పద్మ వెంకటేశ్వర రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు జి.రాఘవేంద్ర రెడ్డి,ప్రతాప్,శ్రీనివాస్ గౌడ్, లక్ష్మీకాంత్ రెడ్డి,వెంకటేష్ నాయుడు,చక్రీధర్ రెడ్డి,రాజారెడ్డి,బీచుపల్లి,మోనేష్

మరోజా,సి.కె.రంగన్న,జాంపల్లి భరత్ సింహారెడ్డి,శేఖర్ నాయుడు, గాజుల కృష్ణారెడ్డి,శ్రీరాములు,లక్ష్మారెడ్డి,డ్యాం శీను,మున మౌర్య,మునిరెడ్డి,వీరేష్, గౌడ్,మరియు వివిధ గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పట్టభద్రులు మరియు తదితరులు పాల్గొన్నారు......

బిజెపి.ఎమ్మెల్సీ అభ్యర్థి విజయం కోసం కృషి చేయాలి

కొత్తూరు మండల్ బిజెపి మండల్ అధ్యక్షుడు అత్తపూరము మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో

షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు పీకే న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 31 మండల ఇంచార్జ్ కొత్త శ్రీధర్ రెడ్డి!రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి విజయం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆ పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికల మండల ఇంచార్జ్ కొత్త శ్రీధర్ రెడ్డి కార్యకర్తలను కోరారు. బిజెపి రాష్ట్ర ఇంచార్జ్ సునీల్ బన్సల్ గారి ఆదేశాల మేరకు శనివారం నాడు షాద్నగర్ నియోజకవర్గం లోని కొత్తూరు మండల పరిధిలోని పెంజర్ల గ్రామంలో బీరప్ప స్వామి దేవాలయం ఆవరణలో మండల శాఖ అధ్యక్షులు అత్తాపూర్ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి విజయం కోసం చేపట్టాల్సిన సూచనలు, సలహాలను ఇచ్చి ఆయన కార్యకర్తలకు దశ, దిశ నిర్దేశం చేశారు . అలాగే భవిష్యత్తులో పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలని ఆయన కోరారు. పార్టీ కార్యకర్తలు గ్రామాల వారిగా పట్టభద్రులను గుర్తించి ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు హక్కు కోసం నమోదు చేయించాలని ఆయన

కార్యకర్తలను కోరారు. ఈ సమావేశంలో బిజెపి ఎస్సీ సెల్ మాజీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎర్రోళ్ల యాదయ్య, బిజెపి జిల్లా మాజీ కార్యవర్గ సభ్యులు మాణిక్యం, జిల్లా మాజీ కౌన్సిల్ సభ్యులు మంగలి రమేష్, ఏంజెల్ పెంజర్ల బూత్ కమిటీ అధ్యక్షులు వనం జంగయ్య , బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి సంగేమ్ శివకుమార్ తోపాటు నాయకులు వనం శీను, గట్టు శివలింగం, అక్కి అరుణ్ గౌడ్, నరసింహ, మంగలి ప్రశాంత్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదలకు నాణ్యమైన వైద్యం అందించండి

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్చెరులో కార్పొరేట్ స్థాయి ఆసుపత్రి ఏర్పాటు కావడం సంతోషకరం

ప్రాచీన్ గ్లోబల్ ఆసుపత్రి ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే జిఎంఆర్..

పటాన్చెరు,అక్టోబర్ 31(సీ కే న్యూస్ ప్రతినిధి):పటాన్చెరు ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం సంతోషకరమని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలకు సైతం నాణ్యమైన వైద్యాన్ని అందించాలన్న లక్ష్యంతో మరిన్ని ఆధునిక వైద్య సదుపాయాలు అందుబాటులోకి రావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. శనివారం పటాన్చెరులో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రాచీన్ గ్లోబల్ ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి హాజరై..ఆసుపత్రిని ప్రారంభించి, అందుబాటులోకి తీసుకువచ్చిన ఆధునిక వైద్య సదుపాయాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పటాన్చెరు పారిశ్రామికంగా, జనాభా పరంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ప్రజల ఆరోగ్య అవసరాలకు అనుగుణంగా కార్పొరేట్ స్థాయి ఆసుపత్రులు ఏర్పాటు కావడం శుభపరిణామమన్నారు. వైద్య సేవలు కేవలం ఆర్థిక స్థోమత కలిగిన వారికే పరిమితం కాకుండా పేదలకు కూడా అందుబాటులో ఉండాలని

సూచించారు. ఆసుపత్రి యాజమాన్యం నాణ్యమైన వైద్య సేవలతో పాటు పేదలకు అందుబాటు ధరల్లో వైద్యం అందించే దిశగా కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి చైర్మన్ వెంకట్ ఆలపాటి, మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, అమీన్పూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి, పృథ్వీరాజ్, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

లింగరాజుపల్లిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ.

ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందింప చేస్తాం.

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 31.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డులను లింగరాజుపల్లి గ్రామంలో పంపిణీ చేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ బోడిగే లింగస్వామి లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పరిపాలన అధికారి, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, మహిళలు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

హెల్మెట్ లేకుంటే యముడు మీ వెంటే ....

పెబ్బేరు, అక్టోబర్31 (సి కే న్యూస్)రోడ్డు ప్రమాదాల నివారణకు, ద్విచక్ర వాహనదారుల్లో హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పించేందుకు పెబ్బేరు ఎస్ఐ వెంకటేష్ గౌడ్ వినూత్న ప్రచారానికి శ్రీకారం చుట్టారు. "హెల్మెట్ లేకుంటే యముడు మీ వెంటే.. యముడు మిమ్మల్ని మింగేస్తాడు.." అనే హెచ్చరికతో రూపొందించిన ఫ్లెక్సీ ప్రజల దృష్టిని ఆకర్షిస్తోంది. రోడ్డు భద్రత మరియు హెల్మెట్ ప్రాధాన్యతపై పెబ్బేరు ఎస్ఐ వెంకటేష్ గౌడ్ సరికొత్త పద్ధతిలో చేపట్టిన ప్రచారం ప్రశంసలు అందుకుంటోంది. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోతే జరిగే ప్రమాద తీవ్రతను కళ్లకు కట్టేలా ఆయన ఒక వినూత్న ఫ్లెక్సీని ఏర్పాటు చేసి వాహనదారుల్లో మార్పు తెచ్చే ప్రయత్నం చేస్తున్నారు. సాధారణంగా పోలీసులు హెల్మెట్ ధరించాలని సూచనలు చేస్తుంటారు. అయితే ప్రమాద తీవ్రతను ప్రజలకు కళ్లకు కట్టినట్లు వివరించేలా యముడి చిత్రాన్ని, హెల్మెట్ ప్రాధాన్యతను తెలియజేసే సందేశాన్ని ఫ్లెక్సీలో పొందుపరిచారు. హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని ఈ ప్రచారం ద్వారా తెలియజేస్తున్నారు.

వాహనదారులు తమ గమ్యస్థానాలకు సురక్షితంగా చేరుకోవాలంటే ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ద్విచక్ర వాహనం నడిపే వ్యక్తితో పాటు వెనుక కూర్చున్న వారు కూడా హెల్మెట్ ధరించాలని సూచిస్తున్నారు. కుటుంబ సభ్యుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఈ సందేశం

గుర్తుచేస్తోంది.

ప్రజల ప్రాణాలను కాపాడటమే లక్ష్యంగా ఇలాంటి వినూత్న అవగాహన కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని పలువురు అభిప్రాయపడుతున్నారు. హెల్మెట్ ధరించండి..ప్రాణాలను కాపాడుకోండి.. మీ కుటుంబానికి అండగా నిలవండి.. అన్నదే ఈ ఫ్లెక్సీ ఇచ్చే ప్రధాన సందేశం అని ఎస్ఐ తెలిపారు.

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పట్టభద్రుల మీజ ఎన్నికల ఓటర్ ఎన్రోల్మెంట్ కార్యక్రమం.

మధిరఅక్టోబర్ 31(సికె న్యూస్) మధిర లో ఉన్న వివిధ విద్య సంస్థలకు వెళ్లి అక్కడ ఉన్నటువంటి పట్టభద్రులను ఓటర్ ఎన్రోల్మెంట్ చేయించడం జరిగింది. నవంబర్ 6 తారీకున ఎన్రోల్మెంట్ ప్రక్రియను ముగుస్తున్నందున అర్హులైన అందరూ ఓటర్ నమోదు చేసుకోవాల్సిందిగా భారతీయ జనతా పార్టీ నాయకులు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు శివరాజు సుమంత్,మీజ ఎన్నికల జిల్లా కో ఇన్చార్జ్ చిలువేరు సాంబశివరావు, అసెంబ్లీ కన్వీనర్ మర్సకట్ల స్వర్ణాకర్,జిల్లా కార్యదర్శులు, రామ్ శెట్టినాగేశ్వరరావు,కుంచం కృష్ణారావు, దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పాపట్ల రమేష్, మండలనాయకులు,బియ్యవరపు రామకృష్ణ,చక్రవర్తిలో వరదరాజు, బొడ్డు రామకృష్ణ, మాదిరాజు సాయిరాం, పరిమళ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరా గాంధీ గారికి ఘనంగా నివాళులు

సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల భారతదేశ దివంగత ప్రధాని ఉక్కు మహిళ శ్రీమతి ఇందిరా గాంధీ 42 వ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి తుమ్మల జయలక్ష్మి నర్సింహులు యాదవ్ మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్ ,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ , కౌన్సిలర్ బాబర్ , పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ మహమ్మద్ ఇసాక్ ,కౌన్సిలర్లు నాగులు యాదవ్ ,కరాటే సత్యం ,రిజ్వాన్ చంద్రశేఖర్ ,బంగి ప్రియాంక సుదర్శన్ ,శ్రీలత భాస్కర్ , అంజు మోసిన్ , రేష్మ ఇలియాస్ , కో ఆప్షన్ సభ్యులు షరీఫ్ అనిత గంట రమేష్ జములమ్మ టెంపుల్ మాజీ చైర్మన్ సతీష్ మాజీ కౌన్సిలర్ సంఘాల నరసింహులు ,సీనియర్ నాయకులు శ్రీనివాస్ఝుఝుజ పాల్గొన్నారు

గార్లపాడులో మహిళా భవన నిర్మాణానికి భూమిపూజ

సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం గార్లపాడు: గ్రామ సర్పంచ్ పరిమళ శివరాజు ఆధ్వర్యంలో ఈరోజు గార్లపాడు గ్రామపంచాయతీ పరిధిలో మహిళా భవన నిర్మాణం కోసం భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి సర్పంచ్ పరిమళ శివరాజు, ఉపసర్పంచ్ రాఘవేంద్ర, పంచాయతీ కార్యదర్శి మోహన్ గౌడ్ హాజరయ్యారు. వార్డు సభ్యులు యశోదమ్మ, రాధమ్మ, సర్వేషు, సుజాత, ఆర్. వెంకటన్న, జంగలప్ప, జంగిల్ అన్నతో పాటు గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.అలాగే మహిళా సంఘాల నాయకురాలు సరస్వతి, మహిళా సంఘాల అధ్యక్షులు, సభ్యులు, గ్రామ మహిళలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.గ్రామంలో మహిళలకు ఉపయోగపడే భవనం నిర్మాణం చేపట్టేందుకు భూమిపూజ నిర్వహించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. గ్రామాభివృద్ధికి అందరూ సహకరించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

గద్వాల్ పట్టణంలో ఘనంగా ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు

సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల గద్వాల్ పట్టణంలో గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ౘ టీజీ ఎస్సీడిసిఎఫ్ఎల్ ఛైర్పర్సన్ శ్రీమతి సరితా తిరుపతయ్య ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధానమంత్రి, ఉక్కు మహిళ స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ గారి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఇందిరా గాంధీ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశ ఐక్యత, సమగ్రత కోసం ఆమె చేసిన సేవలను, దేశ అభివృద్ధికి అందించిన కృషిని నాయకులు ఈ సందర్భంగా స్మరించుకున్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పట్టణ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని ఇందిరా గాంధీ గారికి ఘనంగా నివాళులర్పించారు.

భారత మాజీ ప్రధాని కి ఘన నివాళి..
ఉక్కు మహిళ, భారత మాజీ ప్రధానమంత్రి.

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. శ్రీమతి ఇందిరా గాంధీ 42 వ వర్ధంతి సందర్భంగా ఢిల్లీ లోని ఇందిరా స్మారక స్థూపం (శక్తి స్థల్) వద్ద శ్రీమతి ఇందిరా గాంధీ కి ఘనమైన నివాళి అర్పించిన చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు.కన్నెబోయిన గోపి యాదవ్ ఈ సందర్భంగా భారత దేశాన్ని విదేశీ శత్రువుల భారీ నుండి అంతర్గత ఏర్పాటు వాదుల నుండి రక్షించడంలో ఆమె కీలకమైన పాత్ర వహించారని కొనియాడారు . ప్రపంచ దేశాలకు నాయకత్వం వహించిన వీర వనిత శ్రీమతి ఇందిరాగాంధీ అని కొన్నారు. ఏర్పాటు వాదుల చేతుల్లో ఆమె మరణించిన నేటికీ భారతజాతి మదిలో బలమైన నాయకురాలు గా, జాతి గుండెల్లో సుస్థిర స్థానం ఏర్పరచుకున్న వీర వనిత శ్రీమతి ఇందిరా గాంధీ అని జ్ఞాపకం చేసుకున్నారు . ఈ కార్యక్రమంలో జోనల్ ఇంచార్జ్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులులిఆలస్యం బసవయ్యలి పాల్గొన్నారు

గాంధీనగర్ కాలనీ లో ఏం ఎస్ ఎఫ్ గ్రామ కమిటీ ఎన్నిక..

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. గ్రామ నాయకులు అందే గోపి అధ్యక్షతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది,

అధ్యక్షుడిగా ఉప్పర నవదీప్ అధికార ప్రతినిధి రాయపాటి అజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి అందే బ్యుల ఉపాధ్యక్షులు అందే సౌమ్య, ఎన్నుకోవడం జరిగింది, కమిటీ సభ్యులుగా మాతంగి రోహిత్ రాజ్ మిరియాల లాస్య, దర్శ హాసిని, మాతంగి రితీష్ రాజ్, దర్శ సన్నీ, నారపోగు రాకేష్ కుమార్ నారపోగు రితిక్ తదితర విద్యార్థులను ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ... భవిష్యత్తులో అన్ని రాజకీయ విద్యార్థి సంఘాలకు దీటుగా ఎమ్మెస్ ఎఫ్ ఎదగాలని కృష్ణ మాదిగ గారి ఆశయాలే మన జీవిత ఆశయాలుగా పనిచేయాలని కోరారు ఈ కార్యక్రమంలో చింతకాని మండల అధ్యక్షులు నారపోగు నాగేంద్రబాబు, జిల్లా నాయకులు పగిడిపల్లి రవీంద్ర చిర్రా ఉపేందర్ కుక్కల దిలీప్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా 'హాలోవీన్ 2026'

పటాన్చెరు, అక్టోబర్ 31(సీ కే న్యూస్ ప్రతినిధి): హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ లైఫ్ వారు శనివారం 'ది ఫర్గాటెన్ ఫెయిర్ -- హాలోవీన్ 2026'ను ఎంతో ఉత్సాహంగా, పండుగ వాతావరణంతో నిర్వహించారు. భయానకమైన ఇతివృత్తాలు, సృజనాత్మకమైన వేషధారణలు, ఉత్సాహభరితమైన కార్యకలాపాల ద్వారా హాలోవీన్ యొక్క అసలు స్వరూపాన్ని ఈ కార్యక్రమం చాటింది. వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులు, హాలోవీన్ స్ఫూర్తితో కూడిన ఉత్తేజకరమైన దుస్తుల ద్వారా తమ సృజనాత్మకతను ఊహాశక్తిని ప్రదర్శిస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులకు తమను తాము వ్యక్తీకరించుకోవడానికి, ఒకరితో మరొకరు మమేకమవ్వడానికి, ఉల్లాసభరితమైన ప్రాంగణ అనుభవాన్ని ఆస్వాదించడానికి ఒక అద్భుతమైన అవకాశాన్ని ఈ కార్యక్రమం కల్పించింది. దీనిని పలువురు విద్యార్థులు అభినందించి, ఇటువంటి ఆసక్తికరమైన, సృజనాత్మక విద్యార్థి కార్యకలాపాలను ప్రోత్సహించినందుకు విశ్వవిద్యాలయ యాజమాన్యానికి తమ కృతజ్ఞతలను తెలియజేశారు

పెద్ద మారూర్ గ్రామంలో ఉపాధి హామీ పనులను తనిఖీ చేసిన

చిన్నంబావి మండల ఎంపీడీవో సుర్ణ ఆదర్శ్ గౌడ్

మస్టర్‌లో అక్రమాలకు తావులేకుండా అవినీతి అరికట్టాలి

కొలతల ప్రకారం ప్రతి ఒక కూలి పనులు చేయాలి

సి కె న్యూస్ కొల్లాపూర్ ప్రతినిధి చిన్నంబావి మండలంలోని పెద్దమారూర్ గ్రామ శివారులో వి.బి.జి. రామ్ జీ పథకం క్రింద చేపడుతున్న ఉపాధి హామీ పనులను చిన్నంబావి మండల ఎంపీడీవో సుర్ణ ఆదర్శ్ గౌడ్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఫీడర్ ఛానల్, కాల్వల పూడికతీత పనులను పరిశీలించడంతో పాటు కూలీల హాజరు మస్టర్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కూలీలు తమకు కేటాయించిన కొలతల ప్రకారం పనులు చేయాలని సూచించారు. ఒకరి పేరుతో మరొకరు పనికి రావద్దని, పనికి హాజరుకాని వారి పేర్లను మస్టర్‌లో నమోదు చేయరాదని స్పష్టం చేశారు. జాబ్ కార్డులు ఉన్న ప్రతి ఒక్కరికీ ఉపాధి కల్పించాలని అధికారులకు సూచించారు. కూలీలకు వేతనాలు సకాలంలో అందించాలని, పని ప్రదేశాల్లో తాగునీరు, నీడ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ప్రథమ చికిత్స సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావం దృష్ట్యా తాగు నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించుకోవాలని కూలీలకు సూచించారు. ఈ తనిఖీలో ఏ పీ ఓ ధనుంజయ్ రాజు, మెట్లు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి, ఇందిరా గాంధీ వర్ధంతి కార్యక్రమం

జాతీయ ఐక్యత, సమగ్రతను కాపాడుకోవాలి
విద్యార్థులకు అధ్యాపకుల సూచన

ప్రభుత్వ జూనియర్ కళాశాల నాగులవంచలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కార్యక్రమం

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. నాగులవంచ, అక్టోబర్ 31: ప్రభుత్వ జూనియర్ కళాశాల నాగులవంచలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో శనివారం భారత ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి, భారత మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ వర్ధంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ బాబు మాట్లాడుతూ దేశ ఐక్యత, సమగ్రత కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. అదేవిధంగా ఇందిరా గాంధీ దేశానికి అందించిన సేవలను వివరించారు. కళాశాల చరిత్ర అధ్యాపకులు కృష్ణార్జున రావు మాట్లాడుతూ పటేల్ జీవిత విశేషాలు, స్వాతంత్ర్య ఉద్యమంలో ఆయన పోషించిన పాత్ర, దేశంలోని సంస్థానాల విలీనంలో చేసిన కృషిని వివరించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జి. మల్లయ్య మాట్లాడుతూ విద్యార్థులు జాతీయ ఐక్యత, సమగ్రత, దేశభక్తి వంటి విలువలను అలవర్చుకోవాలని, మహనీయుల జీవితాల నుంచి స్ఫూర్తి పొందాలని సూచించారు.

ఆంగ్ల అధ్యాపకురాలు పరిహీన ఖాన్ మాట్లాడుతూ ఇందిరా గాంధీ రాజకీయ జీవితం, నాయకత్వ లక్షణాలు, దేశ అభివృద్ధికి ఆమె అందించిన సేవలను వివరించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు అల్లు, విజయ్, శ్రీనివాసరావు, వెంకట్ రెడ్డి, రాంబాబు, నాగేశ్వరరావు, ఐలేశ్వర్, వేణుగోపాల్, పద్మావతి, యశోద, సూరారెడ్డి తదితరులు పాల్గొన్నారు. కళాశాల విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. జాతీయ ఐక్యతే దేశ బలం.. మహనీయుల ఆశయాలే భావితరాలకు స్ఫూర్తి అని ఈ సందర్భంగా వక్తలు పేర్కొన్నారు.

ఏఐసిసి నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమంలో పాల్గొనేందుకు

చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఢిల్లీ పయనం.

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఏఐసిసి పిలుపు మేరకు రేపు ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ నిర్వహించనున్న నిరసన కార్యక్రమంలో పాల్గొనేందుకు చింతకాని మండలం నుంచి మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు, జిల్లా మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు మడుపల్లి భాస్కర్ రావు, గాంధీనగర్ ఉపసర్పంచ్ వంగూరు రమేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు వనం బాబు, చింతకాని మండల కాంగ్రెస్ కార్యదర్శి కూరపాటి రాము తదితరాలు ఢిల్లీకి ప్రయాణమయ్యారు

ఎస్సీ కాలనీలో సీసీ రోడ్ల పనుల పరిశీలన

నాణ్యతతో త్వరగా పనులు పూర్తి చేయాలి: సర్పంచ్ కొండూరి పరిశుద్ధరావు

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. కోమట్లగూడెం గ్రామంలోని ఎస్సీ కాలనీలో నిర్మాణంలో ఉన్న సీసీ రోడ్ల పనులను గ్రామ సర్పంచ్ కొండూరి పరిశుద్ధరావు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, ఎలాంటి జాప్యం లేకుండా త్వరగా పూర్తి చేయాలని సూచించారు. గ్రామంలోని అన్ని కాలనీలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాధారాణి, ఉపసర్పంచ్ అవులూరి రామిరెడ్డి, వార్డు సభ్యులు వి. వెంకటేశ్వర్లు, బి. కుటుంబరావు, గ్రామ పెద్దలు అవులూరి శ్రీనివాస్ రెడ్డి, టి. రమేష్, ఎర్ర శ్రీను, కొరివి జోజీ, రాజశేఖర్, ఫీల్డ్ అసిస్టెంట్ బి. నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో కూలిన స్లాబ్ పెచ్చులు.. ఇద్దరు విద్యార్థినులకు గాయాలు!

- శిథిలావస్థకు చేరిన భవనం.. విద్యార్థుల ప్రాణాలకు రక్షణ కరువు!
- ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళనలో విద్యార్థులు, తల్లిదండ్రులు
- పాఠశాలను పరిశీలించి విద్యార్థినులను పరామర్శించిన ఖమ్మం జిల్లా స్వేరోస్ కమిటీ
- మరమ్మతులకు తక్షణమే నిధులు విడుదల చేయాలి

సి కే న్యూస్ ఖమ్మం జిల్లా బోనకల్ మండల కేంద్రంలోని ఎస్సీ బాలికల గురుకుల పాఠశాలలో అపరిశుభ్రత, భవన నిర్వహణ లోపాలు ఒకవైపు ఉంటే.. మరోవైపు శిథిలావస్థకు చేరిన భవనం విద్యార్థినుల ప్రాణాలకు ముప్పుగా మారుతోంది. పాఠశాలలోని తొమ్మిదో తరగతి గదిలో శనివారం స్లాబ్ పెచ్చులు ఊడి పడటంతో ఇద్దరు విద్యార్థినులు గాయపడిన ఘటన కలకలం రేపింది. ఈ ప్రమాదంలో పూజిత, కీర్తన అనే ఇద్దరు విద్యార్థినులకు గాయాలయ్యాయి. దీంతో తోటి విద్యార్థినులు భయాందోళనకు గురయ్యారు. విద్యార్థినుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ప్రమాదకరంగా మారిన పాఠశాల భవనంలి

పాఠశాల భవనాన్ని పరిశీలిస్తే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో స్పష్టంగా కనిపిస్తోంది. తరగతి గదుల పైకప్పుల నుంచి సిమెంట్ పెచ్చులు పెద్ద ఎత్తున ఊడిపోవడంతో పాటు లోపల ఉన్న ఇనుప చువ్వలు సైతం బయటకు కనిపిస్తున్నాయి. పైకప్పు పలుచోట్ల పగుళ్లు ఏర్పడి శిథిలావస్థకు చేరినట్లు ఫొటోల్లో స్పష్టంగా కనిపిస్తోంది. వరండా పైకప్పుపై కూడా పొడవైన పగుళ్లు ఏర్పడి పెచ్చులు ఊడిపోయాయి. ఇలాంటి పరిస్థితుల్లో విద్యార్థినులు ప్రతిరోజూ తరగతి గదుల్లో చదువుకోవాల్సి రావడం ఆందోళన కలిగిస్తోంది.

ప్రమాదం జరిగిన వెంటనే స్పందించిన ఖమ్మం జిల్లా స్వేరోస్ కమిటీ

విద్యార్థినులకు గాయాలైన విషయం తెలుసుకున్న ఖమ్మం జిల్లా స్వేరోస్ కమిటీ సభ్యులు గురుకుల పాఠశాలకు చేరుకుని గాయపడిన విద్యార్థినులను పరామర్శించారు. అనంతరం పాఠశాల భవనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. భవనం పైకప్పుల పరిస్థితి, పెచ్చులు ఊడిపడుతున్న ప్రాంతాలను పరిశీలించి ఆందోళన వ్యక్తం చేశారు.

స్వేరో అధ్యక్షులు కొండ్రు రామచంద్రు మాట్లాడుతూ.. గురుకుల పాఠశాల భవనం శిథిలావస్థకు చేరుకుందని, విద్యార్థినులు చదువుకునే తరగతి గదుల్లోనే ఇలాంటి ప్రమాదాలు చోటుచేసుకోవడం బాధాకరమన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు వారి భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందన్నారు. చిన్నారులకు మరోసారి ఇలాంటి ప్రమాదం జరగకుండా అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని కోరారు. తదుపరి క్లాసులు భవనం మరమ్మతులు చేపట్టే వరకు విద్యాభ్యాసం ఆగకుండా వేరే చోట విద్యార్థులకు తరగతులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

మరమ్మతులకు తక్షణమే నిధులు విడుదల చేయాలిలి

పాఠశాల భవనం పరిస్థితిని ఉన్నతాధికారులు స్వయంగా పరిశీలించి, ప్రమాదకరంగా ఉన్న తరగతి గదులకు మరమ్మతులు చేపట్టాలని, అవసరమైన నిధులను వెంటనే విడుదల చేయాలని ఖమ్మం జిల్లా స్వేరోస్ అధ్యక్షులు కొండ్రు రామచంద్రు స్వేరో జిల్లా ప్రధాన కార్యదర్శి సోమపొంగు శ్యామ్ సుందర్ స్వేరో ఎగజ్యుకుటివ్ మెంబర్ కన్నెపోగు రాజేష్ స్వేరో మరియు బహుజన విద్యార్థి సంఘాల నాయకులు రాజశేఖర్, మధు తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికుడి బ్యాగులో రూ.10 లక్షల చోరీ..

నిందితుడు అరెస్ట్

రూ.9.50 లక్షలు స్వాధీనం చేసుకున్న రామచంద్రపురం పోలీసులు

రామచంద్రపురం, అక్టోబర్ 31(సీ కే న్యూస్ ప్రతినిధి): కర్ణాటక ఆర్టీసీ బస్సులో ప్రయాణికుడి బ్యాగులో ఉన్న రూ.10 లక్షల నగదును చోరీ చేసిన కేసును రామచంద్రపురం పోలీసులు, సీసీఎస్ సిబ్బంది సంయుక్తంగా ఛేదించారు. ఈ కేసులో కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఉమేష్ చవాన్ (27)ను అరెస్ట్ చేసి, అతడి నుంచి రూ.9.50 లక్షల నగదుతో పాటు మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు.

వివరాల్లోకి వెళితే.. అశోక్‌నగర్‌కు చెందిన వ్యాపారి వెంకట రమణ కర్ణాటక ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న సమయంలో ఆయన బ్యాగులో ఉన్న రూ.10 లక్షల నగదు చోరీకి గురైంది. ఈ ఘటనపై బాధితుడు రామచంద్రపురం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

రామచంద్రపురం పోలీసులు, సీసీఎస్ సిబ్బంది సమన్వయంతో దర్యాప్తు కొనసాగించి, చోరీకి పాల్పడిన ఉమేష్ చవాన్‌ను గుర్తించి అరెస్ట్ చేశారు. నిందితుడి నుంచి రూ.9.50 లక్షల నగదు, మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు.

కేసును సమర్థవంతంగా ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసు సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.